Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

| | | | | |
|---|---|---|---|---|
| గురువారం, నవంబర్ 06, 2025 | సంపుటి - 20 | సంచిక 52 | వెల - 4రూ | పేజీలు - 12 |

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

- సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు
- ఆలయాల్లో శైవరాధన..కార్తీక దీపాల వెలిగింపు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపు కున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచ రించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి.



2



## డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

- న్యూయార్క్, వర్జీనియా మేయర్లుగా డెమాక్రట్లు
- న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ
- వర్జీనియాలో లెఫ్టినెంట్ గవర్నర్‌గా గజాలా హాష్మీ
- ఇద్దరూ భారతీయ మూలాలు ఉన్న వ్యక్తులే కావడం విశేషం

న్యూయార్క్ : అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అగ్రరాజ్యం అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో భారతతి సంతతికి చెందిన వ్యక్తులు, డెమోక్రాట్లు తమ హవా కొనసాగించారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్, వర్జీనియాలో జరిగిన తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం సాధించారు. న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఈ ఘనత సాధించిన తొలి ముస్లిం, భారత సంతతి, ఆఫ్రికన్ సంతతికి చెందిన తొలి మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. 34 ఏండ్ల మమ్దానీ జూన్‌లో జరిగిన డెమోక్రాటిక్ ప్రైమరీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ అభ్యర్థిగా నిలిచారు. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై మమ్దానీ విజయం సాధించారు. 2లో



# బిజెపిలో త్వరలోనే బిఆర్‌ఎస్ విలీనం

## ఈ రెండు పార్టీలు ఒక్కటే అని రుజువయ్యింది

- గత పార్లమెంట్ ఎన్నికల్లో వీరి బంధం బట్టబయలు
- మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్న సిఎం
- రేంవత్‌తో భేటీ అయిన క్రైస్తవ సంఘాల నేతలు


హైదరాబాద్ : జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ క్రమంలో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కారిస్తానని మాటిచ్చారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి 2లో

**బీఆర్‌ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాకపోవడానికి కుమ్మక్కు రాజకీయాలే కారణమని విమర్శించారు. బిజెపిలో బిఆర్‌ఎస్ విలీనం ఎంతోదూరం లేదన్నారు. ఈ మేరకు ఈ రెండు పార్టీలు ఒక్కటే అంటూ బీఆర్‌ఎస్ బీజేపీలపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధామంత్రి నరేంద్రమోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ఆరోపించారు.**



## మార్పుకోసం.. నవశకం కోసం ఈ ప్రస్థానం

- న్యూయార్క్‌లోని కొత్తతరానికి థాంక్యూ
- నెహ్రూ ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'ని ప్రస్తావన
- న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్‌దాని



## వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా హైదరాబాద్ వాసి

న్యూయార్క్ : వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా డెమోక్రాట్ గజాలా హష్మీ విజయం సాధించారు. అమెరికా రాష్ట్రల్లో ఈ పదవికి ఎన్నికైన తొలి ముస్లిం మహిళగా ఆమె సరికొత్త రికార్డు సృష్టించారు.



## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- శ్రీకాకుళం విమెన్స్ కాలేజీలో అదనపు గదులకు ప్రారంభం
- విద్యార్థులతో ముచ్చటించిన కేంద్రమంత్రి రామ్మోహన్

శ్రీకాకుళం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు. అందుకు వారికి తన సహకారం ఉంటుందని అన్నారు.



2

## కర్నాటక రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

మృతులు సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తింపు

సంగారెడ్డి : కర్ణాటకలోని హల్లిఖేడ్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వ్యాను, కారు ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు తెలంగాణ వాసులు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.



## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ఏం చెప్పారో..ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయిందని 2లో

## దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

### ఎవరి హయాంలో ఏం చేశామో వివరిద్దాం

### సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్



**హైదరాబాద్ అభివృద్ధిపై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు.**

హైదరాబాద్ : బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని ÷ర్ అయ్యారు. ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని... రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనలతోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వంద లింకు రోడ్లు నిర్మించామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా

తరువాయి 2లో

## బీహర్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

### మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు

### ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ



న్యూఢిల్లీ : బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్ అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు.

తరువాయి 2లో

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు.తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝూరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్తితి లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు, భారత రాష్ట్ర సమితికి మధ్య ఎలాంటి అవగాహనా ఒప్పందం జరగలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యనే అవగాహన కుదిరిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంతో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

బుధవారం శ్రీకాకుళం పట్టణంలో ఉమెన్స్ కళాశాలలో అదనపు భవనాల ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో తన తల్లి కూడా చదివారని తెలిపారు. స్టేట్‌లో అధికంగా ఈ మహిళా కళాశాలలో విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. రూ. 99 లక్షలతో 5 అదనపు తరగతి గదులు నిర్మించామని తెలిపారు. పిల్లల మైండ్ అభివృద్ధి చెందాలంటే అందరూ ఆటలు ఆడాలని కేంద్రమంత్రి అన్నారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల నుంచి కోరుకునేది ఒక్కటే అని.. యూత్ అంతా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలంతా పెద్ద పెద్ద లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పిల్లలంతా చదువు సమయంలో చదువు పైనే దృష్టి పెట్టాలని సూచించారు. వేదిక ఎదురుగా విద్యార్థులతో కలిసి నేలపైన కూర్చుని మరీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం కల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. కోతకు గురైన పెద్ద గనగల్లవానిపేట వద్ద సముద్ర తీరాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు.

# ఫీజు బకాయిలు చెల్లించాల్సిందే

### 8న కళాశాలల అధ్యాపకులతో సభ
### ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడి

హైదరాబాద్,నవంబర్5 : ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు తమ ఆందోళన ఒనసాగుతుందని ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడించింది. బకాయిలు చెల్లించకుండా బెదరింపులకు దిగడం సరికాదని, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు బంద్ కొనసాగిస్తామని సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా బంద్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు బకాయిల్లో 50 శాతం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. మా డిమాండ్‌లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం. ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న కళాశాలల అధ్యాపకుల సభ నిర్వహిస్తాం. సుమారు 70వేల మంది దీనికి హాజరవుతారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఎంతగానో వేధిస్తున్నా భరిస్తూ వచ్చాం. ఆమెను ఆ విభాగం నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారానికి కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నాం. మూడు నెలలకు బదులు ఒక నెలలోనే కమిటీ రిపోర్టు అడగాలి. మార్చి నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి. కాలేజీలపై విజిలెన్స్ దాడుల్లో నియంతృత్వ ధోరణి కనిపిస్తోందన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే 10లక్షల మంది విద్యార్థులతో భారీ సభ నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులతోనే తమ సమస్యలను చర్చిస్తామని అన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టుల హతం

ఖమ్మం,నవంబర్5 : ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం, మారిమల్ల అడవుల్లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఆ ప్రాంతంలోని మావోయిస్టులను భద్రతా దళాలు చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. భద్రతా దళాలు సంఘటనా స్థలంనుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇంకా అదే ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే, మావోయిస్టుల మృతిపై పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

# బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం ఎందుకు స్పందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కేసుల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. గతంలో కవితనే ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసేందుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క దళితుడే మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. తమ మంత్రివర్గంలో నలుగురు దళితులకు అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చామని అన్నారు. అత్యంత నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలని ఈడీ ఆఫీసుకు పిలిచి విచారణ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీకి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణెళిష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

# డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

ఒక ఉన్నత కుటుంబం నుంచి స్వయం ప్రకటిత ప్రజాస్వామ్య సోషలిస్ట్ అయిన మమ్దానీ భారత సంతతికి చెందిన తల్లిదండ్రులకు ఉగాండాలో జన్మించాడు. ఏడేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నారు. 2018లో సహజ పౌరసత్వం పొందారు. మరోవైపు వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ రేసులో భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఇలా న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 34 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. ఈ పదవి దక్కించుకున్న తొలి భారత-అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. జొహ్రాన్ మమ్దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ. భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూడ్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడింది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. జొహ్రాన్ మమ్దానీ రాజకీయ విజయాల వెనుక తల్లిదండ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు. నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయ వాద, మూస సిద్ధాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు. 'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు. మమ్దానీ విజయం అధ్యక్షుడు ట్రంప్ పాలనకు గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఎన్నికల్లో ఆయనను అడ్డుకునేందుకు రిపబ్లికన్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించ లేదు. రిపబ్లికన్ల విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే మమ్దానీ.. తన ప్రచారంలో పదునైన విమర్శలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. దీంతో ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. మమ్దానీ ఎన్నికల్లో గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ సాయం అందదని ఓ దశలో అధ్యక్షుడు హెచ్చరించారు కూడా..! యూదు వ్యతిరేకి అంటూ రిపబ్లికన్లు ఆయనపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాటన్నింటికి ఎదురొడ్డి నిలిచిన మమ్దానీ.. ఓటర్ల దృష్టిని ఆకర్షించడం పైనే ప్రధానంగా దృష్టిపెట్టారు. ఉచితాలు, హామీలతో ప్రచారం చేశారు. అవన్నీ కలిసొచ్చి మమ్దానీ విజయం సాధించారు.

## మార్పుకోసం..నవశకం కోసం ఈ ప్రస్థానం

న్యూయార్క్ : అమెరికా స్థానిక ఎన్నికల్లో న్యూయార్క్ మేయర్ పదవిని డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్దానీ సొంతం చేసుకున్నారు. ఆ స్థానాన్ని దక్కించుకున్న తొలి ఇండియన్-అమెరికన్ ముస్లింగా చరిత్ర సృష్టించారు. విజయానంతరం ఆయన మాట్లాడుతూ.. భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రస్తావన తీసుకువచ్చారు. మార్పు కోసం, నవ శకం కోసం ఈ రాత్రి తీర్పు వెల్లడైంది. జనవరి ఒకటిన నేను మేయర్‌గా ప్రమాణస్వీకారం చేస్తాను అని జొహ్రాన్ వెల్లడించారు. ఈ సందర్భంగా నెహ్రూ ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'ని ప్రస్తావించారు. నవశకం వైపు అడుగువేసినప్పుడు, ఒక శకం ముగిసినప్పుడు, సుదీర్ఘ అణచివేతకు గురైన జాతి నుంచి గళం వినిపించినప్పుడు.. చరిత్రలో ఇలాంటి క్షణాలు అరుదుగా వస్తాయి' అని తన విజయానికి ఆపాదించి మాట్లాడారు. ఈ విజయాన్ని కట్టబెట్టిన తన మద్దతుదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. న్యూయార్క్‌లోని కొత్తతరానికి థాంక్యూ. మేం మీకోసం పోరాడుతాం.. ఎందుకంటే మేం మీలాంటివాళ్లమే. మన చేతుల్లోనే భవిష్యత్ ఉంది. రాజవంశాన్ని కూల్చివేశాం. ట్రంప్.. ఇదంతా మీరు చూస్తున్నారని నాకు తెలుసు. మీకు చెప్పడానికి నా వద్ద నాలుగు మాటలు ఉన్నాయి. సౌండ్ పెంచండి. మీరు మాలో ఎవరినైనా చేరుకోవాలంటే మా అందరినీ దాటాలని మమ్దానీ నేరుగా ట్రంప్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన అలా మాట్లాడుతుంటే.. ఇది ప్రారంభమ వుతుంది అని ట్రూత్ సోషల్‌లో అధ్యక్షుడు రాసుకొచ్చారు. అలాగే రిచర్డ్ అనే ట్యాక్సీ డ్రైవర్‌తో కలిసి సిటీ హాల్‌లో వెలుపల 15 రోజులు నిరాహార దీక్ష చేసిన స్టోరీని వెల్లడించారు. ఇది మీ నగరం, ప్రజాస్వామ్యం మీది.. అని వ్యాఖ్యానించారు. అలాగే తన తల్లిదండ్రులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను తీర్చిదిద్దింది మీరే. నేను మీ కుమారుడిని అయినందుకు గర్వంగా ఉందని అన్నారు. సోషలిస్ట్ భావజాలం ఉన్న మమ్దానీ న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై విజయం సాధించడం విశేషం. ఉగాండా జాతీయుడైన మహమూద్ మమ్దానీ- భారతీయ సినీ డైరెక్టర్ మీరానాయర్‌కు జన్మించిన సంతానమే జొహ్రాన్. ఈ ఎన్నికను ట్రంప్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆయనే స్వయంగా ప్రచారంలో పాల్గొన్నా కూడా ఫలితం లేకపోయింది. ఇక, అతిపిన్న వయస్సు (34 ఏళ్లు)లో న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికైన వ్యక్తిగా మమ్దానీ రికార్డ్ సృష్టించారు. విజయం తర్వాత మేయర్ ఆఫీస్ దృశ్యాలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

# దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

ఎందుకు పూడ్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ మాదిరిగా రేవంత్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.



హైదరాబాద్ సిటీలో మళ్లీ తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్‌నేనని విమర్శించారు. చెత్త సమస్య పరిష్కారానికి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని నొక్కిచెప్పారు. మెట్రో నిర్మించిన ఎల్అండ్ టీని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఫ్లైల ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదని అన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ.12వేల డ్రగ్స్ దొరికితే పట్టింపులేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్ట్‌ను ఇంటింటికీ పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ.1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. స్ఆర్‌డీపీ కింద రూ.333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ.900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ.కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ.600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు. పండుగల కోసం 14కోట్లు అందించామని, అన్నపూర్ణ భోజనాల కోసం రూ.2కోట్లు చెల్లించినట్లు వివరించారు. మైనారిటీల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని, రూ.51కోట్లతో గురుకులాలన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు రూ.30కోట్లు ఖర్చు చేశామన్న కేటీఆర్.. రూ.180కోట్లు మంచినీటి కోసం ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. పార్కుల నిర్వహణకు రూ.20కోట్లు, డీఆర్ఎఫ్ పెట్టి ప్రజలకు సహాయక చర్యలు అందించామన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.5328 కోట్లు ఖర్చు చేస్తే.. రెండేళ్ల రేవంత్ పాలనలో ఎంత ఖర్చు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూపించి రేవంత్ ఓట్లు అడగాలని, గోపీనాథ్ వేసిన శిలాఫలకం జూబ్లీహిల్స్‌లో ఎక్కడికి పోయినా కనిపిస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు వచ్చాయని.. రేవంత్ పాలనలో ఎన్ని వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలే న్యాయనిర్ణేతలని.. జూబ్లీహిల్స్‌లో సరైన జవాబిస్తారన్నారు.

## కుటుంబ కలహాలతో బిడ్డతో సహా తల్లి ఆత్మహత్య

### హుస్సేన్ సాగర్‌లో లభించిన శవాలను గుర్తించన పోలీసులు

హైదరాబాద్ : కుటుంబ కలహాలతో వివాహిత తన కుమార్తెతో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే గుర్తు తెలియని శవంగా పోలీసులు భద్రపరిచారు. చివరకు దర్యాప్తులో ఆమెను కీర్తిక అగర్వాల్‌గా గుర్తించారు. లేక్ పోలీసుల వివరాల ప్రకారం..పాతబస్తీలో నివాసముంటూ వ్యాపారం చేస్తున్న పృథ్విలాల్, చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కీర్తిక అగర్వాల్(28) దంపతులు. వీరికి రెండేళ్ల కుమార్తె బియ్యారా ఉంది. దంపతుల మధ్య గొడవలతో ఆమె ఏడాదిన్నర కిందటే బహదూర్‌పురలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్ద కుమార్తెతో కలిసి ఉంటోంది. ఈనెల 2న హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సోమవారం నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివరాలు లభ్యం కాకపోవడంతో మార్చురీకి తరలించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తమ కుమార్తె, మనుమరాలు కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఆత్మహత్యకు పాల్పడిన మహిళ కీర్తిక అగర్వాల్‌గా గుర్తించిన ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఆమె తన కుమార్తెతో కలిసి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని భావించి పరిశీలించగా మంగళవారం పాప మృతదేహాన్ని గుర్తించారు.

## వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా హైదరాబాద్ వాసి

హైదరాబాద్‌కు చెందిన గజాలా నాలుగేళ్ల ప్రాయంలో తన తల్లి, సోదరుడితో కలిసి అమెరికాలోని జార్జియాకు వెళ్లారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆమె తండ్రి ప్రసిద్ధ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చదువుల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ అనేక స్కాలర్‌షిప్పులు, ప్రోత్సాహకాలు అందుకున్న గజాలా.. జార్జియా సదరన్ విశ్వవిద్యాలయంలో బీఏ ఆనర్స్ చదివారు. అట్లాంటాలోని ఎమరి వర్సిటీ నుంచి సాహిత్యంలో పీహెచ్‌డీ చేశారు. అజహర్‌తో వివాహం అనంతరం గజాలా 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి మారారు. 30 ఏళ్ల పాటు ఆమె అక్కడే రేనాల్డ్స్ కమ్యూనిటీ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 2019లో ఆమె తొలిసారిగా అమెరికా ఎన్నికల్లో గెలుపొందారు. 2024లో ఆమె సెనెట్ విద్య, వైద్య కమిటీ చైర్‌పర్సన్‌గా డెమోక్రటిక్ పార్టీ తరఫున ఎన్నికయ్యారు.

## కర్నాటక రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

మృతులను సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40)గా గుర్తించారు. వీరంతా గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది.

## బీహార్‌లో ఎన్‌డిఏ కూటమిదే విజయం

పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

## మరికొంత తగ్గిన బంగారం వెండి

హైదరాబాద్,నవంబర్5 : డాలర్ బలపడుతున్న నేపథ్యంలో బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఫెడ్ రేట్‌లో కోతపై కూడా ఆశలు సన్నగిల్లుతుండటంతో బంగారం రేటు నానాటికీ పడిపోతోంది. అంతర్జాతీయ ట్రెండ్స్‌ను ప్రతిఫలిస్తూ భారత్‌లో కూడా పసిడి ధరలు దిద్దుబాటుకు లోనవుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం బుధవారం ఉదయం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ. 1,22,540గా ఉంది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ.800 మేర ధరలో కోత పడింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,450 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల్లో కూడా భారీగా కోత పడింది. కిలో వెండి ధర రూ.3200 మేర తగ్గి రూ.1,50,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 3,969 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలర్ సూచీ 0.12 శాతం మేర పెరిగి 99.99కు చేరుకుంది. గత మూడు నెలల్లో ఇదే గరిష్ఠం. దీంతో, పసిడి, వెండి ధరలు దిగొస్తున్నాయి. ఈ వారమంతా బంగారం ధరల్లో దిద్దుబాట్లు తప్పవనేది మార్కెట్ వర్గాల అంచనా.

## యూపిలో పట్టాలు దాటుతుండగా ఘోరం

### రైలు ఢీకొని నలుగురు యాత్రికుల దుర్మరణం

లక్నో,నవంబర్5 : ఉత్తరప్రదేశ్‌లో రైలు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. మిర్జాపూర్‌లో బుధవారం రైల్వే పట్టాలు దాటుతున్న యాత్రికులను ఓ రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది. కార్తిక పౌర్ణమి నేపథ్యంలో యాత్రికులు గంగానదిలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి చోపాన్ ప్రాంతం నుంచి వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. యాత్రికులు చోపాన్-ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో చునార్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అనంతరం వారు ప్లాట్‌ఫాం వైపు దిగకుండా మరోవైపు ఉన్న పట్టాలపై దిగారు. అక్కడి నుంచి ఎదురుగా ఉన్న ప్లాట్‌ఫాం పైకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ట్రాక్ పైకి వచ్చిన హౌరా-కల్కా నేతాజీ ఎక్స్‌ప్రెస్ వారిని ఢీకొట్టింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

## పర్యాటకంగా మంగినపూడి అభివృద్ధి

### సముద్రతీరంలో సాగరహారతి పట్టిన మంత్రి

విజయవాడ,నవంబర్5 : కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులు సముద్ర స్నానాలు చేసారు. సాగర సుప్రభాత హారతితో మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్నానాలను ప్రారంభించారు. ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ బెదరింపులు

**అభ్యర్థి నవీన్ యాదవ్ తీరుపై బిఆర్ఎస్ మండిపాటు**

**ఈ బెదరింపులు దేనికి సంకేతమన్న బాల్క సుమన్**



హైదరాబాద్,నవంబర్5 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి బెదిరింపులకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతోనే ఆయన బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఈ బెదిరింపులు దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. పట్టపగలే హత్యలు, దోపిడీలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లో చిన్న అవాంఛనీయ ఘటన జరగలేదని తెలిపారు. హైదరాబాద్‌లో బతుకుతున్న ప్రతి ఒక్కరూ హైదరాబాదీయులే అని.. వాళ్ల కాలికి ముళ్లు గుచ్చుకుంటే.. నా పంటితో తీస్తానని కేసీఆర్ సీఎం హోదాలో అన్నారని గుర్తుచేశారు. శాంతి భద్రతలు కఠినంగా అమలుచేశారని తెలిపారు. దీనివల్ల హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం విస్తరించిందని అన్నారు. కేసీఆర్ పాలనలో పారిశ్రామికరంగం, రియల్ ఎస్టేట్ రంగం పెరిగిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో పెట్టుబడులకు తెలంగాణ గేట్‌వే ఆఫ్ ఇండియాగా ఉంటే.. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ గన్ కల్చర్‌కు అడ్డగా మారిందని బాల్క సుమన్ విమర్శించారు. జూబ్లీహిల్స్ అనేది సంగమం లాంటి నియోజకవర్గమని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రవర్తన ఎలా ఉందో ఆలోచించుకోవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. హైదరాబాద్ ప్రగతి తెలంగాణ పురోగతికి దోహదపడిందని అన్నారు. హైదరాబాద్ లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేసినందుకు .. 2018లో అత్యధిక సీట్లు వచ్చాయని తెలిపారు. రెండు సందర్భా ల్లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ బీఆర్ఎస్ కైవసం చేసుకుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో తిరోగమన దిశగా కొనసాగుతోందని బాల్క సుమన్ విమర్శించారు. వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే మంత్రి, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో తిరగడం లేదని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అన్నారని.. ఒక్క గ్యారంటీ కూడా అమలుకు నోచుకోలేదని తెలిపారు. రైతు డిక్లరేషన్ అన్నారని.. రైతులకు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. మంత్రివర్గం మొత్తం జూబ్లీహిల్స్‌లో దిగారని.. జూబ్లీహిల్స్‌ను రణరంగంగా మార్చేశారని అన్నారు. ఆడబిడ్డ కన్నీళ్లపై డ్రామా అని మంత్రులు మాట్లాడుతున్నారని.. గోపీనాథ్ కూతుళ్లు ప్రచారం చేస్తే వాళ్లపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

# కూతరు కులాంతర వివాహం


**నమ్మించి కిడ్నాప్ చేయబోయిన తల్లిదండ్రులు**

జగిత్యాల,నవంబర్5 : వాళ్లిద్దరు మనస్ఫూర్తిగా ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఆరేళ్ల ప్రేమలో ఉన్న వారు కులాంతర వివాహం చేసుకొని పెళ్లిబంధంతో ఒక్కటయ్యారు. అయితే ఇది నచ్చని వధువు తల్లిదండ్రులు కూతురిని నమ్మించి కిడ్నాప్‌కు ప్రయత్నించారు. వివరాల్లోకి వెళ్తే..జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లికి చెందిన మర్రి రాకేష్‌తో పెద్దపెల్లి జిల్లా పాలకుర్తికి చెందిన ప్రియాంక ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కాగా, కులాంతర వివాహానికి ప్రియాంక తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో వారు ఓ గుడిలో పెళ్లి చేసుకున్నారు. అయితే కొన్ని నెలల తర్వాత ప్రియాంకకు ఆమె తల్లి ఫోన్ చేసి మాట్లాడి కలిసిపోయినట్లు నటించారు. జరిగింది ఏదో జరిగిపోయిందని సొంతి ఊరికి రమ్మని నమ్మబలికారు. వారి మాటలు నమ్మి వెళ్లగా మార్గమధ్యంలో ప్రియాంకను ఆమె తల్లిదండ్రులు, బావ కిడ్నాప్ చేయడానికి యత్నించారు. ఎలాగోలా స్థానికుల సహాయంతో తప్పించుకున్న ప్రియాకం తల్లిదండ్రులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# వెబ్ సిరీస్ పాత్రలే వాళ్ల పేర్లు..

**150 కోట్లు లూటీ చేసిన సైబర్ నేరగాళ్లు**

న్యూఢిల్లీ: సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్లు(%జఎవతీ జతీఱఎఱఅఖశ్రీం%) భారీ చోరీలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. అయితే ఢిల్లీకి చెందిన ఓ గ్యాంగ్ కూడా సుమారు 150 కోట్లు లూటీ చేసింది. నెట్‌ఫ్లిక్స్ థ్రిల్లర్ మనీ హెయిస్ట్ సిరీస్‌ను ప్రేరణగా తీసుకుని భారీ స్కెచ్ వేశారు ముగ్గురు వ్యక్తులు. ఆ థ్రిల్లర్ సిరీస్‌లో ఉన్న పేర్లనే వాళ్లు పెట్టుకున్నారు. అయితే పోలీసులు ఆ ముగ్గుర్నీ పట్టుకున్నారు. ఆ ముగ్గురూ ఆన్‌లైన్‌లో 23 కోట్లు లూటీ చేసినట్లు కూడా తెలిసింది. మోసానికి పాల్పడిన ఆ గ్యాంగ్ సభ్యులను అర్పిత్, ప్రభాత్, అబ్బాస్‌గా గుర్తించారు. ఆ ముగ్గుర్నీ ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేస్తే మంచి రిటర్న్స్ వస్తాయని ఆ దొంగలు సోషల్ మీడియాలో యూజర్లకు ప్రామిస్ చేశారు. వెబ్ సిరీస్‌లో ఉన్న పాత్రల పేర్లను వాళ్ల వాడుకున్నారు. తమ వివరాలను దాచేందుకు ఈ రకంగా ప్రయత్నించారు. అర్పిత్ ఓ లాయర్. కానీ అతను ప్రొఫెసర్‌గా పేరు మార్చుకుని మోసాలకు దిగాడు. కంప్యూటర్ సైన్స్ మాస్టర్స్ గ్రాడ్యుయేట్ అయిన ప్రభాత్ వాజ్‌పేయి ఈ నేరం కోసం అమండాగా మారాడు. ఇక అబ్బాస్ తన పేరును ఫ్రెడ్డీగా మార్చుకుని సోషల్ మీడియాలో హల్‌చల్ చేశారు. అనేక సీక్రెట్ గ్రూపులను క్రియేట్ చేసి.. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేయాలని ప్రజలకు ఎర వేశారు. సోషల్ మీడియా, వాట్సాప్‌లో డజన్ల సంఖ్యలో గ్రూపులను ఓపెన్ చేసి.. స్టాక్‌మార్కెట్ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఒకవేళ ఇన్వెస్ట్ చేస్తే భారీ రిటర్న్స్ వస్తాయని ప్రామిస్ చేశారు. వాస్తవానికి ఆరంభంలో చిన్న చిన్న ప్రాఫిట్స్ ఇచ్చారు. ఒకవేళ ఎవరైనా భారీ మొత్తంలో అమౌంట్ జమ చేస్తే, వాళ్ల అకౌంట్‌ను బ్లాక్ చేసేవాళ్లు. డబ్బును విత్‌డ్రా చేసుకోవాలని ప్రయత్నించేవాళ్లను మోసం చేసేవారు. మరింత డబ్బు డిపాజిట్ చేయాలని బెదిరింపులకు పాల్పడేవాళ్లు. ఈ పద్ధతుల్లో దేశవ్యాప్తంగా సుమారు 300 మందిని మోసం చేసింది ఆ గ్యాంగ్. లగ్జరీ హొటళ్లలో బస చేస్తూ .. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లతో సైబర్ ఫ్రాడ్ కొనసాగించినట్లు పోలీసులు చెప్పారు. దర్యాప్తులో భాగంగా యూపీలోని నోయిడా, బెంగాల్‌లోని సిలిగురిలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ కేసుతో లింకున్న 11 మొబైల్ ఫోన్లు, 17 సిమ్‌కార్డులు, 12 బ్యాంక్ పాస్‌బుక్‌లు, చెక్‌బుక్కులు, 32 డిబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్ లావాదేవీలకు చెందిన స్క్రీన్ షాట్స్, వాట్సాప్ ఛాట్స్‌ను సీజ్ చేశారు. ఈ లూటీ కేసులో చైనా కనెక్షన్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ట్రాన్సాక్షన్స్, కాల్ రికార్డ్స్, ఇంటర్నెట్ లాగ్స్ ద్వారా ఆ గ్యాంగ్‌కు నోయిడా, గౌహతిలో లింకులు ఉన్నట్లు తేల్చారు. ఈ ఫ్రాడ్‌లో కొందరు చైనీయులు కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇదే గ్యాంగ్ ఆన్‌లైన్‌లో వేర్వేరు పద్ధతుల్లో 23 కోట్లు లూటీ చేసినట్లు గుర్తించారు. సైబర్ నేరంలో చైనా నేరగాళ్ల నెట్వర్క్ ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ గ్యాంగ్‌తో లింకున్న ఇతర వ్యక్తులు, విదేశీ నెట్వర్క్ పై పోలీసులు ఆరా తీస్తున్నారు.



# పత్తి కొనుగోళ్లలో సిసిఐ నిబంధనలు

**బిజెపి ఎంపి నగేశ్ ఇంటిని ముట్టడించిన బిఆర్ఎస్**



ఆదిలాబాద్,నవంబర్5 : పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ వైఖరిని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన బీజేపీ ఎంపీ నగేష్ ఇంటి ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎంపీ నగేశ్ ఇంటి ముందు బైఠాయించారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి తొలగించే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకు దిగిన మాజీ మంత్రి తోపాటు బీఆర్ఎస్ నాయకులు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. సీసీఐ తేమ పేరిట పత్తి కొనుగోళ్లను నిరాకరిస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. తేమతో సంబంధం లేకుండా సీసీఐ పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాలకు కారణంగా రైతులు పత్తి పంటను నష్టపోగా సీసీఐ పరిమితులు విధించడం సరికాదని అన్నారు. ఎకరాకు 7 క్వింటాళ్ల కాకుండా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పత్తికి సుంకం తగ్గించి కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

# మల్టీప్లెక్సుల్లో మండుతున్న ధరలు

**ఇలా అయితే థియేటర్ల మూత తప్పదు**

**హెచ్చరించిన సుప్రీంకోర్టు**



న్యూఢిల్లీ,నవంబర్5 : దేశంలోసింగిల్ స్క్రీన్ థియేటర్లు బాగా తగ్గిపోయాయి. మల్టీప్లెక్స్‌ల హవా నడుస్తోంది. అయితే, టికెట్ రేట్ల దగ్గరినుంచి తినే వస్తువుల వరకు మల్టీప్లెక్స్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మినిమం టికెట్ ధర 200 రూపాయలు పైనే ఉంటోంది. కొన్ని మల్టీప్లెక్స్‌లలో వాటర్ బాటిల్ ధర 100 రూపాయలు.. కాఫీ ధర 700 రూపాయలు ఉంటోంది. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు మల్టీప్లెక్స్‌లకు వెళ్లే పరిస్థితి కనిపించటం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మల్టీప్లెక్స్‌లపై భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మల్టీప్లెక్స్‌లలోని టికెట్ రేట్లు 200 రూపాయల వద్ద ఉండాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు మరికొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించింది. కానీ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అమ్మే ప్రతీ టికెట్‌కు సంబంధించిన ఆడిటబుల్ రికార్డ్స్ మెయిన్‌టేన్ చేయాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు నిర్ణయంపై ఓ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహ్తా బెంచ్ తాజాగా విచారణ జరిపింది. ఇఃచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్ మాట్లాడుతూ.. 'మీరు వాటర్ బాటిల్‌కు 100 రూపాయలు, కాఫీకి 700 రూపాయలు తీసుకుంటున్నారు' అని అన్నారు. ఇందుకు మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున కేసు వాదిస్తున్న అడ్వకేట్ ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. 'తాజ్ హోటల్‌లో కాఫీకి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. మరి మీరు ఆ రేట్‌ను ఫిక్స్ చేస్తారా?' అని అడిగారు. ఇందుకు విక్రమ్ నాథ్ బదులిస్తూ.. 'ఈ రేట్లు స్థిరంగా ఉండాలి. సినిమా రంగం రోజురోజుకు దెబ్బ తింటోంది. ఇలాంటి సమయంలో జనం వచ్చి సినిమాను ఎంజాయ్ చేసేలా రేట్లు ఉండాలి. లేకపోతే సినిమా హాళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది' అని అన్నారు. ముకుల్ స్పందిస్తూ..'కర్ణాటక హైకోర్టు తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోమంటే ఎలా?. ఐడీ కార్డులు పెట్టుకుని థియేటర్లకు ఎవరు వస్తారు?' అని ప్రశ్నించారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఎసిబి దాడులు

**ఆరోపణలు రావడంతో మూకుమ్మడిగా సోదాలు**

అమరావతి,నవంబర్5 : ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. మొత్తం 120 చోట్ల ఏసీబీ తనిఖీలు కొనసాగాయి. ఎన్టీఆర్ జిల్లా, కోనసీమ, ఏలూరు, ప్రకాశం, విశాఖ, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో ఏకకాలంలో రైడ్స్ జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ మేరకు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు.. అనుమానాస్పదంగా ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు రావడం చూసిన కొంత మంది సిబ్బంది.. తమ తమ జేబుల్లో ఉన్న నగదు బయటకు విసిరేసినట్లు తెలుస్తోంది. విశాఖపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. మధురవాడ, భోగాపురం, టర్నర్ చౌల్ట్రీతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ సోదాలు చేస్తోంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. శ్రీ సత్యసాయి జిల్లాలోని చిలుమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు రైడ్స్ చేశారు. ఇటీవల కాలంలో సబ్ రిజిస్టర్‌పై పలు ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ రంగంలోకి దిగింది. కార్యాలయం తలుపులు మూసివేసి మరీ ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్స్ ఏసీబీ డీఎస్పీ బీవీ రావు తనిఖీ చేస్తున్నారు.

# బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు

**మండిపడ్డ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ**

హైదరాబాద్,నవంబర్5 : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా తనపై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తనపై తప్పుడు నిందలు వేస్తూ, అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.జూబ్లీహిల్స్ ప్రజలు దొంగ సర్వేలను నమ్మరని పేర్కొన్నారు. ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉన్నానని, గతంలో ఓటమి చెందినా ప్రజలతో మమేకం అయ్యానని నవీన్ యాదవ్ మాట్లాడారు. తాను చదువుకున్న వ్యక్తినని, ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. గతంలో తమ గల్లీకి ఎమ్మెల్యే కూడా రాలేదని, ఇప్పుడు సీఎం వస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తనను కుడి భుజంగా భావించడం తమ అదృష్టమని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి గతంలో కేసీఆర్‌కు సహాయం చేశారన్న నవీన్ యాదవ్, కేసీఆర్ తమ ఇంటికి వచ్చి సహాయం అడిగారని, శత్రువు ఇంటికి వచ్చినా సహాయం చేస్తామని నవీన్ యాదవ్ అన్నారు. 2018లో తనకు అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని ఆయన విమర్శించారు. తనపై వస్తున్న విమర్శలను పట్టించుకోనని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఆధారంగా ఓట్లు అడగాలని ఆయన సూచించారు.

# విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటాం

**ప్రమాద బాధితులతో సిఎంను కలుస్తా పరిహారం చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే**

వికారాబాద్,నవంబర్5 : బస్సు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరలోనే బాధితులతో సిఎం రేవంత్‌ను కలిసి చర్చిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల చొప్పున మొత్తం రూ. 42 లక్షలు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వారి గ్రామాలకు వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. చేవెళ్ల మండలం మిర్జాపూర్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చెక్కులను అందించారు. యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట లక్ష్మి, బందెప్ప దంపతులు, లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన విద్యార్థిని అఖిలారెడ్డి, పేర్ కంపల్లి గ్రామానికి చెందిన సాయి ప్రియ, నందిని, తనూష ప్రమాదంలో మరణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట బందప్ప, లక్ష్మి దంపతులు అక్కడికక్కడే మరణించారు. వాళ్ల పిల్లలు శివలీల, భవానీ అనాథలు కావడంతో వారికి తన సొంత డబ్బులతో ఇల్లు కట్టిస్తానని, వారి పూర్తి బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. త్వరలోనే వారిని సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్తానని చెప్పారు. లక్ష్మీనారాయణపూర్, పేరుకంపల్లిలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆర్థిక సహాయం చేయడంతో పాటు, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత ఉన్నారు.

# టీపీఎల్ క్రికెట్ పోటీలు..

**పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి**

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి క్రీడల్లో రాణించాలని కోరిన మంత్రి శ్రీహరి జూపర్ ఎల్ఈడీ సంస్థ సీఎస్ఆర్ నిధులతో ఈ పోటీలను నిర్వహిస్తోంది రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 600 టీమ్‌లతో లీగ్ టోర్నీ ప్రైజ్ మనీ రూ.80 లక్షలు హైదరాబాద్: తెలుగు ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) క్రికెట్ పోటీల పోస్టర్‌ను తెలంగాణ క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. మంత్రిని ఆయన కార్యాలయంలో టీపీఎల్‌ను నిర్వహిస్తున్న జూపర్ ఎల్ఈడీ సంస్థ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, లీగ్ విశేషాలను వివరించారు. యువతను మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా క్రమశిక్షణ గల క్రీడాకారుడిగా, బాధ్యయుత పౌరుడిగా తయారు చేసే శక్తి క్రీడలకు ఉందని శ్రీహరి అన్నారు. క్రికెట్‌తో పాటు ఏదొక క్రీడలో యువత రాణించాలని, తద్వారా ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ కూడా అలవడుతుందని చెప్పారు. 'సే నో టూ' డ్రగ్స్ ప్రచారాన్ని యువతలోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ టీపీఎల్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కంటెంట్ లైఫ్ స్టైల్ తెలంగాణ వార్తలు వార్తా యాప్ ప్రీమియం ప్రయాణ ప్యాకేజీలు స్థానిక ఈవెంట్ టిక్కెట్లు వార్తా సేవలు సినిమా టిక్కెట్లు ఆర్థిక సలహా సేవలు వార్తల సబ్‌స్క్రిప్షన్ అనంతరం లీగ్ నిర్వాహక సంస్థ జూపర్ ఎల్ఈడీ డైరెక్టర్ ఒ.రమేష్ మాట్లాడుతూ.. తమ సీఎస్ఆర్ నిధులతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ లీగ్‌ను కేవలం వినోదం కోసం నిర్వహించకుండా సమాజంలో ఆరోగ్య భద్రత, ఫిట్‌నెస్, క్రీడలపై అవగాహన పెంచేందుకు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 60 వేదికల్లో 600 టీమ్‌లతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. నాకౌట్ పోటీలకు తెలంగాణ నుంచి 4, ఆంధ్ర నుంచి 4 జట్లు ఎంపిక చేస్తామని అన్నారు. గ్రామీణ క్రికెటర్లకు పెద్ద వేదికలపై క్రికెట్ ఆడే అవకాశం కల్పించాలనేది కూడా తమ ఆలోచన అని తెలిపారు. ఈ టోర్నీ మొత్తం ప్రైజ్ మనీ రూ.80 లక్షలు.



# సంపాదకీయం

## అభినందనలు కాదు... ప్రోత్సాహం అందించండి !

మనదేశంలో క్రీడల్లో గెలిచాకనే అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతాయి. కానీ ఆడుకోవడానికి పాఠశాల స్థాయిలో లేదా కాలేజీ స్థాయిలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రమే. ఏ ప్రభుత్వం వచ్చినా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం అంటుందే తప్పు..ఆచరించి చూపడం లేదు. ఈ విధానం మారలి. క్రీడలకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వారికి అండగా నిలవాలి. క్రీడ ఏదైనా నేర్చుకునేం దుకు అవసరమైన వసతులు కల్పించాలి. అప్పుడే భారత్ ప్రపంచస్థాయిలో సగర్వంగా నిలబడగలుగు తుంది. క్రీడాకరులు అందుకు సిద్దంగా ఉన్నారు. ఇటీవలి మహిళా క్రికెట్ కప్ విజేతల ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఇందులో ఆడిన వారంతా దేశం కోసం చెమటోడ్చారు. తాము పడ్డ కష్టాన్ని మరచిపోయి, దేశ కీర్తిపతాకను రెపరెపలాడించారు. ఈ క్రమంలో ఐదు దశాబ్దాల కలను భారత మహిళలు సాకారం చేశారు. ఆకాశమే హద్దుగా అద్భుత ప్రదర్శనతో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని అమ్మాయిల జట్టు ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. అడ్డంకులన్నీ అధిగమించి, బలమైన దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగులతో ఓడించడం ద్వారా భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. దీంతో దేశం గర్వించింది. అయితే దీని వెనక ఒక్కో అమ్మాయి వ్యథాభరిత జీవితం ఉంది. క్రికెట్‌లో తాము రాణించడానికి వ్యక్తిగతం గా ఎంతో శ్రమించారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 1973లో మనదేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ పోటీల్లో భారత మహిళల ప్రస్థానం మొదలైంది. తొలితరం క్రికెటర్లు సొంత బ్యాటు, కిట్టు లేకపోయినా, జనరల్ బోగీల్లో ప్రయాణిస్తూ సొంత డబ్బులపైనో, చందాల పైనో ఆధారపడి దేశం తరపున ఆడారు. ఆ తరువాత స్పాన్సర్లు ముందుకు రావడం, 2005లో బిసిసిఐ పరిధిలోకి రావడం జరిగాయి. 2022లో పురుషుల, మహిళల జట్ల మధ్య వేతన సమానత్వాన్ని, మహిళల ప్రీమియర్ లీగ్‌ను ప్రవేశపెట్టడం,అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడే అవకాశం లభించడం, ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రావడం వంటి పరిణామాలతో మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాయి. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు అన్నీ దేశం కోసమే అని చెప్పక తప్పదు. తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమో లేదా డబ్బు సంపాదన కోసమో వారు ఆడలేదు. వారు భారత పతకాను ఎగరేయడం వెనక ఉన్న కష్టాలను తెలుసుకుని ప్రోత్సాహనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. అవసరమైతే కేంద్రమే క్రీడలకు సంబంధించి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి కష్టాలను అధిగమించేలా చేయాలి. ఇకపోతే వరుసగా రెండుసార్లు అండర్– 19 అమ్మాయిల జట్టు ప్రపంచకప్ నెగ్గడం, తాజాగా సీనియర్ జట్టు విజయం సాధించడం మహిళా క్రికెట్‌లో ఉజ్వల భవితకు పునాది. ప్రపంచకప్‌లో వరుసగా మూడు పరాజయాలతో డీలాపడిన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో అమోల్ మజుందార్ కోచ్‌గా, మెంటార్‌గా అందించిన ప్రోత్సాహం ఆటగాళ్లలో మానసిక దృఢత్వాన్ని తీసుకొచ్చింది. వన్డే ప్రపంచకప్ టైటిల్ కొట్టడం లో ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో.. తెర వెనుక కోచ్ పాత్ర అంతకుమించి ఉంటుంది. క్రీడాకారిణుల ఫిట్‌నెస్, జట్టు ఎంపిక, కెప్టెన్, ఆటగాళ్లకు దిశా నిర్దేశం, డ్రింక్స్‌బ్రేక్ సమయంలో కెప్టెన్‌కు ఎత్తుగడలను చేరవేయడం.. ఇలా ప్రతి విభాగంలో కోచ్ పాత్ర మరువలేనిది. ఇందుకు నిదర్శనమే వన్డే ప్రపంచకప్‌ను సాధించిన వెంటనే టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పరిగెత్తుకొని వెళ్లి ఒక వ్యక్తి కాళ్లకు నమస్క రించి, ఆలింగనం చేసుకొని కన్నీళ్లు పెట్టుకోవడం. అతడు మరోవరో కాదు.. టీమిండియా హెడ్ కోచ్ అమోల్ మజుందార్. క్రికెటర్‌గా 21ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో ఏనాడూ జాతీయ జట్టుకు ఎంపకవ్వని ఆయన, ఇప్పుడు కోచ్‌గా మహిళా జట్టుకు దిశానిర్దేశం చేస్తున్న తీరు అభినందనీయం. ఈ విజయంలో అతనిదీ ప్రత్యేక పాత్ర అని చెప్పక తప్పదు. మజుందార్ దేశవాళీ క్రికెట్ ఆడే క్రమంలో భారత క్రికెట్ జట్టులో మరో సచిన్ అవుతాడని భావించారు. దేశవాళీ క్రికెట్లో ముంబయి తరపున పరుగుల వరద పారించాడు. 'ది వాల్'గా పేరు తెచ్చుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 171 మ్యాచుల్లో 11,167పరుగులు చేశాడు. ఇందులో 30సెంచరీల, 60అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక 113 లిస్ట్–ఎ క్రికెట్ మ్యాచుల్లో 3,286 పరుగులు కొట్టాడు. 3సెంచరీలు, 26అర్ధసెంచరీలు చేశాడు. కానీ ఆయనకు ఒక్కసారి కూడా టీమిండియా తరపున ఆడే అవకాశం దక్కలేదు. అయినా నిరుత్సాహానికి గురికాలేదు. భారత మహిళలజట్టుకు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాక తన పూర్వ వైభవాన్ని రంగరించి క్రీడాకారిణులను మెరికల్లా తీర్చిదిద్దాడు. దీంతో భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ గెలవడంలో కోచ్‌గా కీలక పాత్ర పోషించాడు. భారత జట్టు కప్ గెలవడం వెనుక ఆయన కృషి, పట్టుదల ఎంత ఉందో అర్థం అవుతుంది. భారత జట్టుకు ఆడలేక పోయినప్పటికీ.. కోచ్‌గా తన కలను సాకారం చేసుకుని సంతృప్తిని పొందాడు. డిఫెండింగ్ ఛాంపియన్, అప్పటికే ఓసారి ఓడించిన ఆస్ట్రేలియా సెమీ ఫైనల్స్‌లో 338 రన్స్ చేయడంతో భారత్ ఓడిపోతుందని క్రీడా పండితులు అంచనా వేశారు. ప్రత్యర్థులంతా చుట్టుముడుతున్నా సహచరులు ఒక్కొక్కరు అవుటవుతున్నా అవరోధాల కు ఎదురొడ్డి ఆస్ట్రేలియాపై అజేయంగా 127 పరుగులుచేసి భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర జెమీమా రోడ్రిగ్స్‌దే. 'ఐ వుడ్ లైక్ టు థాంక్ జీసస్' అన్న ఆమె మాటలను బట్టి ఆమె దైవబలంతో ముందుకు సాగారని గుర్తించాలి. కడపజిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల నల్లపురెడ్డి శ్రీచరణి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 9 మ్యాచ్‌లు ఆడి, 14 వికెట్లు తీయడం ద్వారా ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో నిలవడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లుసైతం ఆమె బౌలింగ్‌ను ఎదుర్కోవ డానికి ఆపసోపాలు పడటం ఆమె నైపుణ్యానికి నిదర్శనం. 22 వికెట్లతో మన దేశానికే చెందిన దీప్తిశర్మ మొదటిస్థానాన్ని దక్కించుకుని, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను సొంతం చేసుకుంది. అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా వైస్ కెప్టెన్ స్మృతి మందాన నిలిచింది. గ్రూప్ దశలో బ్యాటింగ్‌లో స్మృతీ మంధాన, ప్రతీకా రావల్, అమన్‌జోత్, రిచా ఘోష్, బౌలింగ్‌లో దీప్తి శర్మ, క్రాంతిగౌడ్, రేణుకాసింగ్ సత్తా చాటారు. ఫైనల్స్ లో షఫాలీ వర్మ సూపర్ ఇన్నింగ్స్, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో, హర్మన్ ప్రీత్‌కౌర్ కెప్టెన్సీ ఇలా అందరి సమిష్టి కృషే జగజ్జేతగా నిలిపింది. జట్టులోని చాలామంది దిగువ మధ్యతరగతివారే. శ్రీచరణి తండ్రి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చిన్న ఉద్యోగి. గ్రామీణ నేపథ్యం నుంచి కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ ఎదిగారు. మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రేణుక, పోలీస్ కానిస్టేబుల్ కుమార్తె క్రాంతిగౌడ్, తన తండ్రి చెక్కిన బ్యాట్‌తో కెరీర్ మొదలు పెట్టిన అమన్‌జోత్ లాంటి వారంతా అనేక కష్టాలను ఎదురొడ్డి నిలిచిన వారే. ఇన్ని కష్టాల మధ్య కుటుంబ సభ్యులు, కోచ్‌లు లేదా ఇంకెవరైనా ప్రోత్సాహంతో రాణిస్తున్నారే తప్ప ప్రభుత్వ తోడ్పాటు, ప్రోత్సాహం కరువవుతున్నాయి. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, క్రీడాకారులు రాణించడానికి కావలసిన ప్రోత్సాహం ప్రభుత్వాల నుంచి రావాలి. వారిని రంగం మీద నిలిపి గెలుపుగుర్రాలుగా మలచాలి.

# కెనడాలోనూ తిరోగమన చర్యలు




### భారతీయులకు తాత్కాలిక వీసాల రద్దు
### విద్యార్థులకు కూడా భారీగా కోత విధింపు

న్యూఢిల్లీ,నవంబర్5 : భారతీయులకు జారీచేసిన తాత్కాలిక వీసాలను మూకుమ్మడిగా రద్దు చేయాలని కెనడా ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అమెరికా తరవాత అంతో ఇంతో ఆశగా ఉన్న కెనడాలో సైతం ఈ మధ్యజాత్యహంకారం పెరగింది. దీంతో పార్లమెంట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్న ఓ బిల్లు ప్రకారం కొవిడ్–19 వంటి మహమ్మారి లేదా యుద్ధ సమయాలలో విదేశీయులకు మంజూరు చేసే తాత్కాలిక వీసాలను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయితే కెనడా ప్రభుత్వం మాత్రం ప్రత్యేకించి కొన్ని దేశాలను లక్ష్యంగా చేసుకుని ఈ అధికారాలను ప్రయోగించాలని భావిస్తున్నట్లు సీబీసీ న్యూస్ వెల్లడించింది. విధానంలోని లోపాలను ఉపయోగించుకుని మోసపూరితంగా తాత్కాలిక వీసాలు పొందకుండా అడ్డుకునే అధికారాలను కూడా ఈ బిల్లులో పొందుపరచాలని కెనడా ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఇమిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజెన్‌షిప్ కెనడా(ఐఆర్‌సీసీ), కెనడియన్ బార్డర్ సర్వీసెస్ ఏజెన్సీస్(సీబీఎస్‌ఏ) నివేదికలను ఉటంకిస్తూ సీబీసీ తెలిపింది. కెనడా ప్రభుత్వం ప్రత్యేకంగా భారత్, బంగ్లాదేశ్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొంది. తాత్కాలిక నివాసులలో ఉద్యోగులు, అంతర్జాతీయ విద్యార్థులతోపాటు సందర్శకులు కూడా ఉంటారు. కెనడా సరిహద్దులను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంట్‌కు సమర్పించింది. సంబంధిత మంత్రికి అపారమైన అధికారాలను కట్టబెట్టే స్ట్రాం÷–రగ్ బార్డర్స్ బిల్లుకు లిబరల్ ప్రభుత్వం ఆమోదించిన పక్షంలో వీసా దరఖాస్తులు భారీ స్థాయిలో రద్దయ్యే అవకాశం ఉందని ఇమిగ్రేషన్ న్యాయవాది సుమిత్ సేన్ గతంలోనే ఆందోళన వ్యక్తం చేశారు. శాశ్వత, తాత్కాలిక వలసలకు అడ్డుకట్ట వేయాలని కెనడా ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం కోసం వేచి ఉంది. కెనడా కళాశాలల్లో చదువుకునేందుకు పర్మిట్ల కోసం వచ్చిన భారతీయ దరఖాస్తులలో దాదాపు 74 శాతం దరఖాస్తులు ఈ ఏడాది ఆగస్టులో తిరస్కరణకు గురైనట్లు రాయిటర్స్ వెల్లడించింది. దశాబ్ద కాలంగా కెనడాలో చదివే అంతర్జాతీయ విద్యార్థులలో అత్యధికులు భారతీయులే ఉంటున్నారు. అయితే ఈ ఏడాది ఆగస్టులో వీసా దరఖాస్తుల తిరస్కరణకు గురైన విద్యార్థులలో కూడా భారతీయులే అత్యధికంగా ఉండడం గమనార్హం.2023 ఆగస్టులో సుమారు 32 శాతం దరఖాస్తులు మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. కెనడా ప్రభుత్వం ఈ నెలలోనే తన ఇమిగ్రేషన్ ప్రణాళికను వెల్లడించనున్నది. దేశంలోకి విదేశీయుల ప్రవేశాన్ని తగ్గించాలని ప్రభుత్వంపై దేశీయంగా ఒత్తిడి పెరుగుతున్నది. జారీ అయిన తాత్కాలిక వీసాలను మూకుమ్మడిగా రద్దు చేసేందుకు ప్రభుత్వానికి అధికారాలు కట్టబెట్టే బిల్లుపై 300కి పైగా పౌర సంఘాలు తీవ్ర నిరసన తెలియచేశాయి. మూకుమ్మడిగా వీసాలను రద్దు చేయడం ద్వారా కెనడా ప్రభుత్వానికి దేశంలో ఉంటున్న విదేశీయులందరినీ ఇక్కడి నుంచి తరలించే అధికారాలు లభిస్తాయని ఆ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మూకుమ్మడిగా వీసాలను రద్దు చేసే అధికారాన్ని పొందడం ద్వారా ప్రభుత్వం పెరిగి పోతున్న పెండింగ్ వీసా దరఖాస్తుల సంఖ్యను తగ్గించాలని భావిస్తోందని ఇమిగ్రేషన్ న్యాయవాదులను ఉటంకిస్తూ బీబీసీ తెలిపింది. ఆశ్రయం కోరుతూ భారతీయులు సమర్పిస్తున్న దరఖాస్తులు భారీగా పెరిగిపోవడమే భారతీయులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. 2023 మేలో కేవలం నెలకు 500 లోపలే ఈ దరఖాస్తుల సంఖ్య ఉండగా 2024 జూలైలో ఇది దాదాపు 2,000కి పెరిగిపోయింది. భారత్ నుంచి వచ్చే తాత్కాలిక వీసా దరఖాస్తులను తనిఖీ చేయడం వల్లే దరఖాస్తుల ప్రాసెసింగ్ కుంటుపడుతున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. 2023 జూలై చివరి నాటికి వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్ సగటు సమయం 30 రోజులు ఉండగా మరుసటి సంవత్సరానికి అది 54 రోజులకు పెరిగింది. ఈ కారణంగా వీసా ఆమోదాలు 2024లోనే బాగా తగ్గిపోయాయి. జనవరిలో 63 వేల దరఖాస్తులను ఆమోదించగా జూన్‌లో అది 48 వేలకు పడిపోయింది.

# ఎంపీ నగేష్ ఇంటిని ముట్టడించిన బీఆర్ఎస్ నేతలు..

### ఆదిలాబాద్‌లో ఉద్రిక్తత

ఆదిలాబాద్ : పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) వైఖరిని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన బీజేపీ ఎంపీ నగేష్ ఇంటి ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎంపీ నగేశ్ ఇంటి ముందు బైఠాయించారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి తొలగించే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకు దిగిన మాజీ మంత్రి తోపాటు బీఆర్ఎస్ నాయకులు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. సీసీఐ తేమ పేరిట పత్తి కొనుగోళ్లను నిరాకరిస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. తేమతో సంబంధం లేకుండా సీసీఐ పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాలకు కారణంగా రైతులు పత్తి పంటను నష్టపోగా సీసీఐ పరిమితులు విధించడం సరికాదని అన్నారు. ఎకరాకు 7 క్వింటాళ్ల కాకుండా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పత్తికి సుంకం తగ్గించి కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండించారు.



# దుబాయ్‌లో కొనసాగుతున్న నారాయణ పర్యటన

### పెట్టుబడులు లక్ష్యంగా పలు సంస్థలతో భేటీ

అమరావతి,నవంబర్5 : ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు విదేశాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను కలుస్తూ పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతమని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు దుబాయ్‌లో, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తాజాగా మంత్రి నారాయణ బృందం దుబాయ్‌లో పర్యటిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మూడు రోజులుగా దుబాయ్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది. ఈరోజు (బుధవారం) బీఆ ఫెసిలిటీ, టెక్టాన్ ఇంజనీరింగ్, అరబ్ – ఇండియా స్పైసెస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశంకానున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, రికవరీ ఎ÷–లాంట్‌లు, వైద్య రంగంలో ఫెసిలిటీ సంస్థ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. విద్యుత్, ఆయిల్, గ్యాస్, వాటర్ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో టెక్టాన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కంపెనీ పేరుగాంచింది. ప్రపంచంలో ఆహార ధాన్యాల ఎగుమతిలో అరబ్ – ఇండియా స్పైసెస్ సంస్థ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా సంస్థల ఛైర్మన్‌లతో మంత్రి నారాయణ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. అనంతరం విదేశీ పర్యటనను ముగించుకుని రాత్రికి మంత్రి నారాయణ దుబాయ్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

# సంగారెడ్డి జిల్లా వద్ద అదుపుతప్పిన బస్సు

### బ్రేకులు ఫెయిల్ అయి విద్యుత్ స్తంభానికి ఢీ


సంగారెడ్డి,నవంబర్5 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటన ఎంతటి విషాదాన్ని నింపిందో అందరికీ తెలిసిందే. బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అందులోని కంకర బస్సులో పడి దాదాపు 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరువక ముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. అయితే ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. జాతీయ రహదారి 65 సమీపంలో పటాన్‌చెరు మండలం ముత్తంగి వద్ద ఆర్టీసీ బస్సుకు ప్రమాదం జరిగింది. ముందు ఉన్న కారును తప్పించబోయి బ్రేక్ ఫెయిల్ కావడంతో బస్సు డివైడర్‌పైకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ప్రయాణికులు ఎవరూ కూడా గాయపడకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సు మేడ్చల్ డిపోకు చెందింది. మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. బస్సులో సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. అయితే ఆర్టీసీ బస్సులకు వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# చేవెళ్ల వాళ్లు చనిపోలే..నేనేం మాట్లాడాలె!

రంగారెడ్డి : 'చేవెళ్ల ప్రమాదంపై మంత్రులు మాట్లాడిన్రు కదా.. ఇంకా నేనేంటి మాట్లాడేది! వాళ్లు చూసుకుంటారు. నువ్వు నాకెందుకు ఫోన్ చేశావు. ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతుంటాయి%ొ% ప్రయాణికులు చనిపోతుంటారు. ఈ రోడ్డుపై ఇప్పటికై చాలామంది చనిపోయారు. అయినా చనిపోయిన వారంతా కర్నాటకకు చెందినవారే, మన ప్రాంతానికి చెందినవారు చనిపోలేదు కదా. ఇందులో నువ్వెందుకు ఫోన్ చేశావు.' ఇవీ కాంగ్రెస్ స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య చేసిన వ్యాఖ్యలు. ప్రమాదం జరిగిన తర్వాత.. ఈ విషయంపై స్పందించాలని కోరుతూ నియోజకవర్గానికి చెందిన లక్ష్మణ్‌కుమార్ అనే వ్యక్తి.. ఎమ్మెల్యేకు ఫోన్ చేశాడు. అధికార పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యేగా ప్రమాదంపై స్పందించాలని కోరాడు. ఇందుకు స్పందించిన కాలె యాదయ్య అసహనానికి గురయ్యాడు. ఫోన్ చేసిన వ్యక్తిపై మండిపడుతూ రుసరుసలాడారు. ఈ ఆడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. చేవెళ్లలో ప్రైవేటు కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసి, ఒకప్లాట్ కొనుగోలు చేశానని, ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో చేవెళ్లలోని ప్లాట్ అమ్ముకుని, మేడ్చల్‌కు వెళ్లిపోయినట్టు లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.

# అంతఃసౌందర్యమే ముఖ్యం!

తిరుమల : మనిషికి బాహ్య సౌందర్యం కన్నా..అంతఃసౌందర్యమే ముఖ్యం . అది లేకుండా బాహ్యంగా ఎంత అందంగా ఉన్నా రాణించలేరు. ఒకరోజు బుద్ధుడు కోసలరాజు ప్రసేనజిత్తు ఆస్థానంలో కూర్చొని ఉన్నాడు. ఆ సమయంలో ఎందరో భిక్షువులు, పండితులు, రాచకుటుంబీకులు, పౌరులు బుద్ధుని ధర్మ ప్రసంగం వినడానికి వచ్చారు. అప్పుడు ఒక జాలరి బంగారు రంగుతో తళతళ మెరుస్తూ కాంతులీనుతున్న ఒక చేపను తీసుకు వచ్చాడు. మహారాజా! ఇది అరుదుగా దొరికే బంగారు తీగ చేప. దీని గురించి వినడమే కాని, ఎప్పుడూ చూడలేదు.ఇన్నాళ్లకి మాకు చిక్కింది. దీన్ని మీకు కానుకగా సమర్పించడానికి తెచ్చారని అన్నాడు జాలరి. రాజు చేపను చూసి ఆశ్చర్యపోయాడు. సభికులు చూడాలనే తలపుతో ఒక బంగారు పళ్ళెంలో పెట్టించి సభముందుంచాడు. సభికులు దాని అందాన్ని, దాని రంగుని, మెరుపుని, ఆకారాన్ని గురించి గొప్పగా చెప్పుకోసాగారు. ఇంతలో చేప పెద్దగా నోరు తెరిచింది. అంతే..! దాని నోట్లోంచి గుప్పున దుర్వాసన వచ్చింది. సభికులందరూ 'ఛీ ఛీ' అంటూ ముక్కులు మూసుకున్నారు. అప్పుడు బుద్ధుడు? 'పాండిత్యం, జ్ఞానం, ప్రతిభాపాటవాలు, నైపుణ్యం మనకి బాహ్య అందాన్ని కలిగిస్తాయి. అవన్నీ ఈ చేపకు ఉన్న శరీరం రంగులాంటివే. ఇక మన మంచి నడవడిక, కుశల ధర్మాన్ని ఆచరించడం, మన శీల సంపద మనలో దుర్గంధాన్ని దూరం చేస్తాయి. పాండిత్యం ఉన్నా శీలగుణం లేని వారి అంతరంగం, హృదయం ఈ చేపలాగే దుర్వాసన కొడుతుందని అంటూ తన ప్రబోధాన్ని ప్రారంభించాడు.



ఆధ్యాత్మికం

# మహిళ రక్షణ కై షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధం

◆ మహిళలు యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో స్కూల్స్ కాలేజీ లలో ర్యాగింగ్ఈవ్ టీజింగ్ పోక్సో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఆత్మహత్యలు డ్రగ్స్ బాల్య వివాహాలు వరకట్నం చట్టాలపై నూతన మహిళా చట్టాలపై డయాల్ 100 టీ సేఫ్ మహిళ భద్రత రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్ క్యూ ఆర్ వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన, మాట్లాడిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు. అక్టోబర్ - 2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ కార్యకలాపాల వివరాలు.. షీ టీమ్ కు అందిన మొత్తం ఫిర్యాదులు అరవై తొమ్మిది వీటిలో పన్నెండు ఫిర్యాదులు నేరుగా షీ టీమ్స్ రామగుండం కార్యాలయాలకు పెద్దపల్లి జిల్లా మంచిర్యాల జిల్లా అందాయి.యాభై ఏడు కేసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడిన ఫిర్యాదులు పన్నెండు రెడ్ హ్యాండెడ్ యాభై ఏడు ఈ పన్నెండు ఫిర్యాదులలో ఎఫ్ఐఆర్ నమోదు చేసినవి నాలుగు చిన్న కేసులు మూడు కౌన్సిలింగ్ ఇచ్చినవి ఒకటి కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించి విడిచిపెట్టినవి రెండు సంబంధిత పోలీస్ స్టేషన్కి పంపినవి ఒకటి విచారణలో ఉన్నవి ఒకటి షీ టీమ్స్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ లలో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మొత్తం అరవై మంది నిందితులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని వారిపై పెట్టి కేసులు నమోదు చేసి, ఎల్ కౌన్సిలింగ్ ఇవ్వడం, తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించడం జరిగింది. ఈ యాభై ఏడు రెడ్ హ్యాండెడ్ కేసుల్లో పెట్టి కేసులు ఆరు కౌన్సిలింగ్ ఎనిమిది హెచ్చరించి పంపించిన వారు నలబైమూడు అక్టోబర్ నెలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు పెద్దపల్లి జోన్ ఇరవై ఎనమిది మంచిర్యాల జోన్ ఇరవై ఐదు మొత్తం యాభై మూడు అక్టోబర్ నెలలో సందర్శించిన హాట్ స్పాట్ ప్రాంతాలు పెద్దపల్లి జోన్ నూట పది ఏడు మంచిర్యాల జోన్ నూట ఇరవై ఆరు మొత్తం రెండువందల నలభై మూడు అని సిపి తెలిపారు.



# విద్య సంస్థల సమీపంలో ఉన్న వైన్స్, బెల్ట్ షాపులను తక్షణమే తొలగించాలి

◆ సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ◆ వి సి కె పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ డిమాండ్

**భూపాలపల్లి నవంబర్ - 5: (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న వైన్ షాపు మరియు బెల్ట్ షాపులను తొలగించాలని వీసీకే పార్టీ సిపిఐ ఎమ్మెల్ మరియు డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సంఘాల నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రార్థన మందిరాలకు లేదా పాఠశాలలకు 500 మీటర్ల దూరంలో వైన్ షాపులు నడిపించాలని ఆదేశాలు ఇచ్చిన కానీ రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్ మాత్రం 100 మీటర్ల పరిధిలో వైన్స్ షాపులు నడిపించవచ్చని ఆదేశాలు ఇచ్చారు. కనీసం వంద మీటర్ల దూరం లేకుండా చిట్యాల మండలంలోని వైన్స్ లు మరియు బెల్ట్ షాపులు ఇష్టఅనుసారంగా విచ్చలవిడిగా నడిపిస్తున్న ఇక్కడి అధికారులు నిమ్మకు నీరెత్తునట్టు భాద్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. ఈ వైన్స్ షాప్స్ మరియు బెల్ట్ షాప్స్ విద్యార్థులు వచ్చే దారిలో ఉండడం వలన విద్యార్థులు మరియు యూవతి యూవకులు టీచర్స్ ఇబ్బందులకు గురి అవుతున్నారు విద్యార్థులు యువత మధ్యనికి ప్రభావితం అవుతున్నారు ఈ ప్రభావితం భవిష్యత్ తరానికి ప్రమాదకరం కావున ఇలాంటి వైన్స్ మరియు బెల్ట్ షాపుల పైన వెంటనే చర్యలు తీసుకొని ఆ వైన్స్ను అక్కడి నుంచి తొలగించాలని విద్యార్థి నాయకులు మరియు ప్రజా నాయకులు మాట్లాడారు లేదంటే పెద్ద ఎత్తున విద్యార్థులతో ధర్నాకు దిగుతామని వారు నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వికేసి పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మరియు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్, విద్యార్థులు కనకం హితేష్, ఉదయ్, వినయ్ పాల్గొన్నారు.



# మాయమైపోతుండు చూడూ.. రైతన్నవాడు దేశానికి రైతే వెన్నుముక .. రైతే రాజు

**బ్యూరో, (ది క్రైమ్ న్యూస్):** వ్యవసాయం దండగ కాదు పండగ.. రైతు సంక్షేమమే మా ధ్యేయం.. రైతన్నల ముఖాల్లో చిరునవ్వే మా లక్ష్యం.. అనే పదాలు చెప్పుకోవడానికి, వినడానికి చాలా బాగుంటాయి.. కానీనిజానికి రైతు తనని రాజు లాగా భావిస్తున్నాడా? అంటే రైతు నోట కాదనే సమాధానమే వినబడుతున్నది. వ్యవసాయం పండగనా? లేక దండగనా? అని ఏ రైతును అడిగినా మా బతుకుల్లో పండుగ ఎక్కడిది? దండగే అంటూ దీనంగా చెప్తున్నాడు. నిజం చెప్పాలంటే .. ఇవాళ వ్యవసాయం చేసే ఏ తండ్రి అయినాతమ బిడ్డల్ని వ్యవసాయం చేయమని ప్రోత్సహించే పరిస్థితి లేదు..ఇది వరకు మన తండ్రుల తరంవాళ్ళనిఉద్యోగాల కోసం ఊరు దాటి బయటికి వెళ్ళనిచ్చేవాళ్ళు కాదు వాళ్ల తల్లిదండ్రులు. మనకు వ్యవసాయం ఉన్నది. భూమున్నది, జాగా ఉన్నది మరి ఇది ఎవరు చెయ్యాలె బిడ్డా... ఎవడి దగ్గరో ఉద్యోగం చేయాల్సిన ఖర్మ నీకెందుకు కొడుకా అని చెప్పి ఆపేవాళ్ళు. అడిగిన జీతం బియ్యని మిడిమేలుకు దొరనుగొల్చి మిడుకట కంటెంన్ వడిగల ఎద్దుల గట్టుక మడి దున్నుక బ్రతకవచ్చు మహిలో సుమతీ.. అంటూ వ్యవసాయం కంటే గొప్పది ఏది లేదని చాటి చెప్పారు. కానీ ఇవాళ బయట పదివేలు ఇచ్చినా మంచిదే.. ఏపని చేసినా మంచిదే నా బిడ్డ ఈ కష్టం చెయ్యొద్దని తల్లిదండ్రులే బ్రతిమాలి తమ పిల్లలను పట్నం పంపించే పరిస్థితి కండ్ల ముందు కనబడుతున్నది. రైతుల పరిస్థితి ఇట్లానే గనుక కొనసాగుతే దేశానికి రేపటి రోజున అన్నం పెట్టేవాళ్ళు ఉండరు.. ఇలాంటి పరిస్థితి ప్రభుత్వాలకు, నాయకులకు ఎందుకు అర్థం కావట్లేదో తెలియదు... రాజులనే రైతులు ఇవాళ దేశంలో అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితిలో ఉన్నారు.. కష్టాన్ని నమ్ముకొని నిజాయితీగా బతికే వాళ్ళు ఎవరైనా ఉన్నారంటే అది కేవలం రైతులే... అలాంటి రైతులు ఇవాళ నరకం అనుభవిస్తున్నారు... ప్రభుత్వం పెట్టుబడి సహాయం ఎప్పుడు అందిస్తుందా అని ఎదురుచూపులే .. యూరియా కోసం పడిగాపులే... ఆఖరికి పగలనకా రాత్రనకా ఎండనక వాననక కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా పడిగాపులే... దీనికి తోడు దేశానికి అన్నం పెట్టడమే రైతులు చేసే పాపమైనట్టు ప్రకృతి కూడా రైతులపై పగబట్టినంక రైతులను ఆదుకునే దేవుడు ఎవరుంటరు? ప్రకృతి కన్నెర్ర చేసినప్పుడు పంటలను కోల్పోయిన రైతులు ప్రభుత్వాల దయా దక్షిణ్యాల కోసం చేతులు చాచి ఎదురుచూస్తున్నారు. నిజంగా దేశానికీ రైతే రాజు అని ప్రభుత్వాలు భావిస్తే రైతులకు ఈ కష్టం ఉండదు... రైతే రాజు అని చెప్పుకుంటూ అన్యాయం చేస్తున్నారు. రాజకీయాల కోసం రైతులను వాడుకున్నన్ని రోజులు రైతుల పరిస్థితి మారదు వాళ్ళ కష్టం తీరదు.. ఈ విషయాలను మనసున్న నాయకులు అలోచించి అన్నదాతలకు అండగా నిలబడిన రోజు .. రైతులకు మేలు జరుగుతది .. వ్యవసాయం నిలబడుతది... రైతులను ఇలాగే చిన్నచూపు చూసి ప్రభుత్వాలు పట్టించుకోని రోజున అన్నదాతలు వ్యవసాయం మానేస్తే ఈ సమాజానికి అడుక్కొని తిందామన్నా అన్నం దొరకదు... చాల దారుణమైన పరిస్థితులు దాపురిస్తాయి



..నాయకులు ఆలోచించాలి. అన్నదాతలకు అడుగడుగునా అండగా నిలబడాలి. అప్పుడే రైతులు రాజు లాగా బ్రతకగలరు.

**రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి. సామాజిక కార్యకర్త. జీలకుంట. ఓదెల మండలం. పెద్దపల్లి జిల్లా**

# మార్వాడీ గో బ్యాక్ జెఎసి జిల్లా కన్వీనర్గా సతీష్ కో కన్వీనర్గా కల్లెపల్లి రవి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మార్వాడీ గో బ్యాక్ జెఎసి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా పెద్దపల్లి పట్టణానికి పోలం సతీష్ యాదవ్, జిల్లా కో కన్వీనర్ గా పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన కల్లెపల్లి రవిని నియమించినట్లు రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు. ఈ మేరకు బుధవారం వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సన్నీ మాట్లాడుతూ గుజరాత్, రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీలు స్థానికుల వ్యాపార, ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. మార్వాడీల వల్ల రాష్ట్రంలో అనేక రంగాల్లో స్థానికులు ఉపాధి కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీల ఆగడాలను అడ్డుకుని స్థానికంగా ఉన్న వివిధ వర్గాల వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాగా తమపై నమ్మకంతో జిల్లా కన్వీనర్, కో కన్వీనర్గా నియమించిన సన్నీకి సతీష్, రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, అలువాల రాజేందర్, బొడ్డుపల్లి రమేష్, ఆరేపల్లి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ భద్ర ఆలయంలో కార్తీక శోభ

- కార్తీక పౌర్ణమితో కలకలలాడిన గుంపుల దేవాలయం
- ఉదయం నుండి ప్రత్యేక పూజలు, వేలాదిగా తరలివచ్చిన మహిళలు

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల మానేరు నది ఒడ్డున వెలసిన శ్రీ కలికి రామభద్ర దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయ ప్రాంగణాన్ని పూర్తిగా విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ ఎత్తున మహిళలు ఉదయం నుండి వేలాదిగా దేవాలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. శివలింగం, దమరుకం వెంకటేశ్వర స్వామి నామం తదితర ఆకారాల్లో దీపాలను వెలిగించారు. మానేరు నదిలో కార్తీక మాస పవిత్ర స్నానాలు చేసి శివుడికి అభిషేకాలు తదితర పూజలు నిర్వహించారు.



# పేదింటి అమ్మాయి పెళ్ళికి 'నీడ' ఆర్థిక సహాయం నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** స్థానిక రమేష్ నగర్ కి చెందిన కూరపాటి స్వరూప కి కూతురు ఉంది. వీరి అనారోగ్యం పేదరిక%శీ% కారణం గా కూతురి అక్షయ కట్నం ఇవ్వలేక పెళ్లి చేయలేని పరిస్థితి వారి చుట్టాల అబ్బాయి గొప్ప మనసుతో అన్ని ఖర్చులు పెట్టుకొని పెళ్లి చేసుకుంటున్నాడు.. నవంబర్ 7వ తేదీన పెండ్లి కనీసం రవాణా చార్జీలు కూడా లేని పరిస్థితి లో విషయం తెలుసుకున్న నీడ సభ్యులు గొప్ప మనసుతో 6016 రూపాయలు పోగు చేసి నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ చేతుల మీదిగా అందించారు.

# నేటి నుండి దేవంపల్లి గురుకులలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్




**మానకొండూర్, నవంబర్ 5(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నేటీ నుండి 8వ తేదీ వరకు 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలోని 13 గురుకులాల నుండి 1105మంది విద్యార్థులు పాల్గొంటారని,బాలురకు మాత్రమే నిర్వహించే పోటీల్లో అథ్లెటిక్స్, కబడ్డీ కోకో వాలీబాల్ టెన్నీకోట్ బాల్ బ్యాడ్మింటన్ హ్యాండ్ బాల్ చెస్ క్యారమ్ పోటీలను జూనియర్, సీనియర్ విభాగాలుగా 10ఈవెంట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కెంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం,అడ్లూరి, ఎమ్మెల్యే కవ్వంపల్లి క్రీడలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. 52మంది ఎస్కార్ట్ ఉపాధ్యాయులు, 28మంది పిఈటిలతో పాటు ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం, వైస్ ప్రిన్సిపాల్ ఆది కొంరయ్య,జునియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం.రేణుక, అధ్యాపకులు మనోహర్, నరసింహ చారి, వ్యాయామ ఉపాధ్యాయులు శివప్రసాద్, ఎల్.రమేష్,జి.అరవింద్, ప్రవీణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొంటారని, అన్ని రకాల సౌకర్యాలతో విద్యార్థులకు క్రీడల నిర్వహణకై ఏర్పాట్లు పూర్తి చేసి 8న ముగింపు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం ప్రకటనలో పేర్కొన్నారు.

# తిమ్మాపూర్ నాయకులతో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



**తిమ్మాపూర్, నవంబర్ 5(ది క్రైమ్ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి బుధవారం ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గత పదేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్నివర్గాలను మోసం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా బిఆర్ఎస్ మార్చిందని ఆరోపించారు. ముస్లింల పాఠశాలలను మూయించి, రిజర్వేషన్ల పేరతో వాళ్ళను నయవంచనకు గురిచేయడమే కాక బిఆర్ఎస్ నుండి ఒక్క ముస్లింని రాజ్యసభకు ఎందుకు పంపించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ను నమ్మి మరోసారి మోసపోవద్దని విజ్ఞప్తి చేస్తూ11న జరిగే ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ఓటరులను కోరారు. బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్ గౌడ్, తిమ్మాపూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారిరమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతి రెడ్డి, బుధారపు శ్రీనివాస్, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మా రెడ్డి, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు ఎమ్మెల్యే వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జమ్మికుంట పోలీసులు





**జమ్మికుంట నవంబర్ 5 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలానికి చెందిన రాజేందర్ అనే రైతు తను ఆరు గాలం కష్టపడి ధాన్యాన్ని పండించే మార్కెట్ కు తరలిస్తున్న తరుణంలో టాక్టర్ అదుపుతప్పి జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ పైన బస్తాలుకింద జారీ పడిపోయారు. దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతు సమాచారం అందుకున్న జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బందిని ఘటన స్థలానికి పంపించారు. నిమిషాల్లో అక్కడికి చేరుకున్న ఎస్ఐ సతీష్ తను స్వయంగా వడ్ల బస్తాలు మోస్తూ టాక్టర్ పై ఎక్కించారు. ఆపద కాలంలో రైతుకు సహాయం చేసి జమ్మికుంట ఎస్సై సతీష్ శభాష్ పోలీస్ అనిపించుకున్నారు.

# జైలులో సత్ప్రవర్తన..బయటి సమాజంలో గడ్డపారతో దొంగతనాలు..

◆ వరుసగా ఐదు దొంగతనాలతో జమ్మికుంట ప్రజలను భయపెట్టిన చేసిన దొంగ అరెస్ట్..

◆ నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని అభినందించిన హుజురాబాద్ ఏసీపి మాధవి..






**జమ్మికుంట నవంబర్ 5 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణానికి చెందిన సోమ సారయ్య అనే వ్యక్తి వరుస దొంగతనాలతో జమ్మికుంట మండల ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట పట్టణం హౌసింగ్ బోర్డ్ కు చెందిన సోమ సారయ్య 2010 సంవత్సరంలో తన భార్య సోమ సత్తెమ్మ హత్య చేసిన కేసులో జీవిత ఖైదు పడింది. సుమారు 15 సంవత్సరాలు జైల్లో శిక్ష అనుభవించే క్రమంలో మరి కతమంది దొంగలతో పరిచయమే ఏర్పడింది. బయటకు వచ్చిన తర్వాత ఒక ఆటో కొని నడపడం ప్రారంభించాడు. ఆటో తో వచ్చే డబ్బులు తన వ్యసనాలకు సరిపోక పోవడంతో, అక్రమంగా పెద్ద మొత్తంలో సులువుగా డబ్బు సంపాదించాలని అనే దురాలోచనతో ఆటోలో ఎల్లప్పుడూ ఒక గడ్డపారం ఉంచుకొని రాత్రి సమయాల్లో షాపులో లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డాడు. సదరు దొంగను నేడు జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో హుజురాబాద్ ఏసిపి మాధవి మీడియా ముందు ప్రవేశపెట్టారు. **ఏసీపీ మాధవి మాట్లాడుతూ...** మే నెలలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలో తాళం వేసిన ఇంటిలో ప్రవేశించి ఇంటి లోపల ఉన్న బీరువా తాళం విరగొట్టి పావు తలం బంగారం సుమారు 20 వేల విలువ కలిగిన బంగారాన్ని దొంగలించాడని, అలాగే జులై నెలలో కళ్యాణ్ జువెలర్స్ షాపు షట్టర్ తాళం విరగొట్టి అందులో ప్రవేశించి రెండు తులాల బంగారం రెండు కిలోల వెండి దొంగతనం చేశాడని ఆ బంగారాన్ని జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి అమ్మి సొమ్మును ఖర్చు చేసుకున్నాడు వెండి వస్తువులు కొంత భాగాన్ని హన్మకొండలో అమ్మి మిగతా వాటిని తన వద్ద ఉంచుకున్నట్టు ఒప్పుకున్నాడని తెలిపారు. ఇలా పట్టణంలో పలు ప్రాంతాల్లో ఇంకా మూడు దొంగతనాలు అనగా మొత్తం ఐదు దొంగతనాలు చేసినట్టు ఒప్పుకున్నట్టు ఏసిపి మాధవి తెలిపారు. పోలీసు వారు నేరస్తుడు నుండి 1.5 కిలోల వెండి, ఐదు గ్రాముల బంగారం, 38,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతడి పై రౌడీ షీట్ ఓపెన్ చేస్తున్నట్టు తెలిపారు. ఇంత కరుడుగట్టిన చాకచక్యంగా పట్టుకున్న జమ్మికుంట పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కానిస్టేబుళ్లు రాజీవ్, రవి లకు ఏసిపి రివార్డు అందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సైలు సతీష్, నాగరాజు, రైటర్ యాకూబ్, జలంధర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.





# హైందవవీరుల ప్రాణత్యాగాలతోనే అయోధ్యలో భవ్యమందిరం

- కొఠారి సోదరుల ఆశయాలతో పనిచేయాలి
- విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరగాలనే సంకల్పంతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ ప్రస్థానం సాగించిన రాజేంద్ర కొఠారి, శరత్ కొఠారి సోదరుల ఆశయాలతో బజరంగదళ్ కార్యకర్తలు ముందుకు సాగాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం పిలుపునిచ్చారు. వారి బలిదానాలను పురస్కరించుకొని బుధవారం హుతాత్మా దివాస్ చేపట్టారు. ఈ సందర్భంగా 15మంది బజరంగదళ్ కార్యకర్తలు బ్లడ్ గ్రూపింగ్ (రక్తనమూనాలు) చేయించారు. అనంతరం సత్యం మాట్లాడుతూ, అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని అడ్డుకోవడానికి అప్పటి సమాజవాది పార్టీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ కరసేవకులను చిత్రహింసలకు గురిచేశాడని, అనధికారిక కట్టడాలపై కాషాయజెండాను పాతిన కొఠారి సోదరులను అత్యంత దారుణంగా కాల్చి చంపించినాడని గుర్తు చేశారు. వారి ప్రాణత్యాగాల ఫలితంగా నేడు అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణ కలను సాకారం చేసుకున్నట్లు సత్యం తెలిపారు. అదేవిధంగా ఆపదలో రక్తం అవసరమున్నవారికి బజరంగదళ్ కార్యకర్తలు రక్తందాతలుగా సేవలందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగదళ్ జిల్లా సహసంయోజకులు భూతగడ్డ రాజ్ కుమార్, జుంజుపల్లి దిలీప్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సత్సంగ ప్రముఖ బొమ్మకంటి రవికుమార్, గిన్నె సతీష్, సాయికుమార్, మణి, చింటూ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక సత్యనారాయణ వ్రతం, ఉసిరి వనంలో వనభోజన కార్యక్రమం

- ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ





**రామగిరి, నవంబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని సెంటినరీ కాలనీలో ని శ్రీ కోదండ రామాలయం శ్రీ శిరిడి సాయి బాబా ఆలయ పరిధిలోని ఉసిరి వనంలో గోవర్ధనగిరి శ్యామ్ సుందరచార్యులు ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం మరియు సామూహిక భోజన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో వ్రత పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, కార్తిక మాసంలో వనభోజనాలు ఆచరించడం పౌరాణికంగా ఎంతో పుణ్యప్రదమని, ఉసిరి వనంలో భోజనం చేయడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతత, ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భక్తుల మధ్య ఐక్యత, సామూహికత, సహకార భావం పెంపొందించడమే కాకుండా సంప్రదాయ సంస్కృతుల పరిరక్షణకు దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు.నిర్వాహకులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు, ఆలయ సిబ్బందికి మరియు స్వచ్ఛంద సేవకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వనం రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట వెంకట రమణారెడ్డి, కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు ముస్త్యాల శ్రీనివాస్,సత్యనారాయణ గౌడ్, శ్రీధర్, తులసిరాం గౌడ్ , భాస్కర్, బండారి సధనందం అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

◆ నరసింహ నామ స్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు ◆ స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కార్తిక పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. మంగళ వాయిద్యాల నినాదాలు, వేదమంత్రాల ధ్వనులతో దేవాలయ పరిసరాలు పుణ్యమయ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. స్వామివారికి పూర్వాహ్నం ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, అలంకరణలు జరిపి ఘనంగా నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల దివ్య అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆనందభాష్పాలతో తడిపారు. "జై నరసింహా", "గోవిందా గోవిందా" నినాదాలతో భక్తులు మారుమ్రోగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించగా, వందలాది మంది భక్తులు భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి సంవత్సరం కార్తిక పౌర్ణమి నాడు జరిగే ఈ వేడుకలకు సమీప గ్రామాల నుంచీ, పట్టణాల నుంచీ, ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు సమర్పించారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి స్వామివారి మొక్కులు చెల్లించి, నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ తరఫున దాసరి మనోహర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఆలయ అర్చకులు కూడా దాసరి మనోహర్ రెడ్డి గారిని ఆశీర్వదించి, వారి సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆశీర్వచనాలు అందించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే దాసరి వెంట మాజీ సర్పంచ్ చిట్యాల కిషన్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్, సదయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా ఐ ఎఫ్ డబ్ల్యూ జె వజ్రోత్సవ వేడుకలు..

◆ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక జాతీయ సంఘం ఐ ఎఫ్ బ్ల్యూజే

◆ టిడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు సౌడమల్ల యోహన్



**జమ్మికుంట నవంబర్ 5 (ది క్రైమ్ న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పట్ల జాతీయ వ్యాప్తంగా 75 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఏకైక జాతీయ జర్నలిస్టు సంఘం ఐఎఫ్ డబ్ల్యూ జె అని నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ అన్నారు. బుధవారం రోజున తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ఫెడరేషన్ కార్యాలయంలో ఐ ఎఫ్ డబ్ల్యూ జే 75వ వజ్రోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు యోహన్ మాట్లాడుతూ దేశంలోనే ఐ ఎఫ్ డబ్ల్యూ జె తొలి జర్నలిస్ట్ యూనియన్ అని 1950 అక్టోబర్ 28 తేదీన ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని, అప్పటినుండి జర్నలిస్టుల సమస్యల పైన ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఫెడరేషన్ ముందుంది అన్నారు. దేశవ్యాప్తంగా 30 వేల పైగా జర్నలిస్టు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే ఇరుడి రాష్ట్రాలతో పాటు శ్రీలంక నేపాల్ భూటాన్ లోని జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యల పైన అంతర్జాతీయ స్థాయిలో కూడా చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐ ఎఫ్ డబ్ల్యూ జె కొన్ని ప్రధాన డిమాండ్ లను ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తుంది అన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొడక్షన్ యాక్ట్ తక్షణ అమలు చేయాలని, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని, దేశవ్యాప్తంగా కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఏ బూ సి సంపత్, జిల్లా నాయకులు అరికిల భానుచందర్ , ఎండి ఖాజా ఖాన్, తోడేటి ఎల్లస్వామి, కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, కండెం వంశీ, పెద్ది సంతోష్, తదితరులు పాల్గొన్నారు.


# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



**ముత్తారం.నవంబర్.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడెడ్ గ్రామంలో బుధవారం ఉదయం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల ను ముత్తారం పోలీసులు పట్టుకున్నారు.బుధవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పొలం రమేష్,ఈసంపల్లి సంతోష్ ఓడెడ్ మానేరు వాగులో నుండి ట్రాక్టర్ లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. రవాణా చేస్తున్న ట్రాక్టర్ల ను ముత్తారం పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.అక్రమంగా ఇసుక,మట్టి రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# బ్రహ్మ పుష్కరిణిలో అత్యంత వైభవంగా పంచసహస్ర దీపాలంకరణ





**ధర్మపురి, నవంబర్ 5, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ నృసింహుని ఆలయంలో శ్రీకమాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా బ్రహ్మ పుష్కరిణిలో (కోనేరులో) పంచసహస్ర దీపాలంకరణను అత్యంత వైభవంగా బుధవారం నిర్వహించారు. అనంతరం గోదావరి హారతి కార్యక్రమంలో స్థానిక శారదా మహిళా మండలి సభ్యులు, వాసవి మహిళా మండలి సభ్యులు, తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ సభ్యులు, దేవస్థానం అర్చకులు, భక్తులు శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆలయం నుండి మేళతాళాలతో, హరినామ సంకీర్తనలతో గోదావరి నదివరకు వచ్చి విశేష పూజల అనంతరం గోదావరి నదిలో దీపాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు, వేదపండితులు, బొజ్జ రమేష్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, రాజగోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లక్ష్మణ్ లావణ్య, స్థానిక సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, బ్రాహ్మణ అన్నదానం సత్రం సభ్యులు, అర్చకులు, సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి హామీ నెరవేర్చుతాం... ఆందోళన వద్దు

- ఓర్వలేకే మాపై ప్రతిపక్షాల విమర్శలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు





**రామగిరి, నవంబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతామని, ప్రతి పక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురి కావొద్దని ప్రజలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి... అత్యధిక మెజార్టీతో నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ బుధవారం ఎల్లారెడ్డి గూడ, కమలాపురి కాలనీ, ఇమాంగూడ, జయప్రకాష్ నగర్, తవాక్కల్ నగర్, అలీ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇంటింటికి తిరిగి వివరించారు. తొమ్మిదేళ్ల పాలనలో నిరుద్యోగులను గాలికొదిలేసిన బీఆర్ఎస్ నేతలు ఈ ఉప ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. మా అభివృద్ధి, సంక్షేమ పథకాలు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతుంటే, అది చూసి ఓర్వలేకే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.





# ఘనంగా నిర్వహించిన గురునానక్ జయంతి వేడుకలు..

**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల పట్టణంలోని తహసిల్ చేరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గురునానక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భారత్ సురక్ష సమితి నాయకులు.... ఈ సందర్భంగా సిసిఎస్ రాజు చిట్ల గంగాధర్ అక్కినపల్లి కాశీనాథం మాట్లాడుతూ గురు నానక్ సిక్కుల మొదటి గురువు సిక్కు మత స్థాపకుడు గొప్ప మానవతావాదని గురు నాన కు బోధనలు లక్షలాదిమందికి స్ఫూర్తిని ఇస్తూనే ఉంటాయని అన్నారు. ప్రపంచ మానవాళిని మంచితనం సేవ మరియు శాంతి వైపు నడిపిస్తూనే ఉంటాయని పేర్కొన్నారు గురునానక్ సామాజిక అసమానతలను కుల వ్యవస్థను వ్యతిరేకించరని దేవుడు ఒక్కడేనని సర్వంతర్యామి అని అందరిలో అన్నిటిలో ఆ పరమాత్మని చూసినవారే భగవత్ కృపకు పాత్రులు అవుతారని బోధించాడు సర్వ మానవ సమానత్వాన్ని కాంక్షించాడు నిజాయితీతో కూడిన జీవితము ప్రధానమని చెప్పాడు మహిళలను గౌరవించాలన్నారు ఇతరులను ఎలా గౌరవించాలి అందరి సంక్షేమం కొరకు ఏ విధంగా కృషి చేయాలి అనే విషయాలను అతని జీవితం నుండి నేర్చుకోవచ్చు. అతని బోధనలను పాటించినట్లయితే ప్రపంచమంతా శాంతి సమానత్వము వెల్లి విరుస్తుందని సేవా భావము అలవడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నారేంద్రుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్ వేముల దేవ రాజం, గాదాసు భూమన్న కొత్తకొండ బాలన్న మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ తునికి అంజన్న చిలుక రాజన్న బా శెట్టి ప్రభాకర్ ఎడమల వెంకటరెడ్డి సిరిపురం గంగారం గణపతి నరేందర్ రాజు ఆర్ఎస్ఎస్ వీరన్న చిలుక సత్యం తదితరులు పాల్గొన్నారు



# నడి రోడ్డు లో పెట్రోల్ బంక్.. ప్రమాద కరంగా మారిన కొత్త బస్టాండ్..

## - భద్రతా నియమ నిబంధనలు తుంగలో తొక్కిన వైనం..



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల పట్టణ లో కొత్తబస్టాండ్ నడి రోడ్డున గల సర్వే. న%శీ%.138 లో ఉన్న 20 గుంటల ప్రభుత్వ భూమి, అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా పట్టణ అభివృద్ధికి ఆటంకంగా నిలిచి ఎన్నో ప్రమాదాలకు కారణం అవుతుంది. భద్రతా విషయం లో నిబంధనలకు తుంగలో తొక్కి, పెట్రోల్ బంక్ గత ముప్పై సంవత్సరాలనుండి వినియోగించు కొంటున్నారు. భద్రత విషయంలో పెట్రోల్ బంకులు రోడ్డు పక్కన నిర్దిష్ట దూరంలో భద్రతా నియమ నిబంధనలకు అనుసరిస్తు, ట్రాఫిక్‌కు అటకం లేకుండా వ్యవహారించాలి.. కానీ వాస్తవానికి ఇక్కడ అలా లేదు.. ఎప్పుడు ఏ రకంగా ప్రమాదం ముంచు కస్తుందో అని వాహన దారులు ప్రజలు ఆందోళన చెందుతున్నారు.. ఇకనైనా పెట్రోల్ బంకుల అనుమతుల విషయం లో నియమ నిబంధనల కు లోబడి, నివాస ప్రదేశాలకు నిర్దిష్ట దూరంగా, సేఫ్టీ ప్రదేశాలలో ఇవ్వాలని వాహనాదారులు, ప్రజలు కోరుకుంటూ న్నారని వాదనలు వినిపిస్తున్నారు.. అంతేకాకుండా పెట్రోల్ బంకు వల్ల పట్టణ అభివృద్ధికి ఆటంకంగా నిలిచి ఎన్నో ప్రమాదాలకు కారణం అయిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుని, పెట్రోల్ బంకును అక్కడినుండి తక్షణమే తీసివేసి ఆ ప్రభుత్వ భూమిని కాపాడి, ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించాలని జగిత్యాల జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు, నాయకులు, ప్రభుత్వ ఆస్తిని కాపాడే హక్కు ప్రతీ ఒక్కరీ భాద్యత అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను కోరుతున్నారు పట్టణ వాసులు...

# కాంగ్రెస్ ప్రభుత్వం - అంటేనే రైతు ప్రభుత్వం

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు**

**ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతాం**

**మంథని ఏఎంసీ చైర్మన్ కుదుదుల వెంకన్న, పిఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్**







**రామగిరి, నవంబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** వర్షాలకు దాన్యం తడిసినప్పటికీ రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని మంథని ఏఎంసీ చైర్మన్ కుదుదుల వెంకన్న, పిఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ఏఎంసీ, ఎగ్లాస్పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్ర%శీ% ప్రారంభోత్సవంలో మంథని ఏఎంసీ చైర్మన్ కుదుదుల వెంకన్న, పిఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ లు పాల్గొనిమాట్లాడారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, పిఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ లు మాట్లాడుతూ నాకు రైతుల సమస్యలు తెలుసు, రైతుల సమస్యను రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తా పరిష్కారం చేపిస్తా రాష్ట్ర ఐటీ. ఈసీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు రైతుల ఇబ్బందులు గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే వ్యవసాయం మార్కెట్ యార్డ్ ను నిర్మించడం జరిగిందని, దీనిని "ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు " సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి రాలేకపోయారని అన్నారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. వర్షాలకు దాన్యం తడిసినప్పటికీ రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. హమాలీ సమస్య అయినా, ఇతర సమస్య అయినా, ఏ సమస్య వచ్చిన ఏఎంసి, సింగిల్ విండో, పాలకవర్గం, సంఘ సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మేనిఫెస్టో లో పెట్టిన మాదిరిగా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే సన్న వడ్లకు క్వింటాల్కు రూ. 500 బోనస్ చెల్లింపు జరిగిందని తెలిపారు. "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది రైతు కూలీ సుఖంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రీధర్ బాబు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి ఇబ్బంది మా దృష్టిలో ఉంది వాటిని త్వరగా పరిష్కరించే దిశగా మేము కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. నిరంతరం రైతుల గురించి ఆలోచించే వ్యక్తి, రైతులు సుభిక్షంగా ఉండాలని తపన పడే నాయకుడు మన శ్రీధర్ బాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని పరామర్శించిన రావుల రమేష్



**తిమ్మాపూర్, నవంబర్ 5(ది క్రైమ్ న్యూస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించగా హైదరాబాద్ లోని మాజీ మంత్రి నివాసంలో హరీష్ రావును బిఆర్ఎస్ తిమ్మాపూర్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ పరామర్శించి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కనగండ్ల తిరుపతి, బేతి శ్రీనివాస్ రెడ్డి, వంగల శ్రీనివాస్ రెడ్డి రావుల రమేష్ తోపాటు హరీష్ రావును పరామర్శించిన వారిలో ఉన్నారు.


# పర్యాటకంగా మంగినపూడి అభివృద్ధి

# సముద్రతీరంలో సాగరహారతి పట్టిన మంత్రి

**విజయవాడ, నవంబర్5:** కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులు సముద్ర స్నానాలు చేసారు. సాగర సుప్రభాత హారతితో మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్నానాలను ప్రారంభించారు. ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేసామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సాగర హారతితో ఓ చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు నదీ స్నానాలు చేసి శివయ్యను దర్శించుకున్నారు. మహిళలు దీపాలకు వెలిగించి నదిలో వదులుతూ నదీ పూజలు చేస్తున్నారు. రాష్ట్రంలోని శివాలయాలు అన్నీ భక్తులతో కిటకిట లాడాయి. హరహర మహాదేవశంభోశంకరఅంటూ ఆ దేవదేవుడిని స్మరించుకుంటున్నారు

# జీర్ణ ఆరోగ్యానికి పచ్చిమిర్చి..

## ప్రతి రోజూ తిన్నారంటే మీ ఒళ్లు ఉక్కుమాదిరి తయారవుద్దంతే!





పచ్చి మిర్చిలో విటమిన్ ఎ, సి, బి-1, బి-1, బి-3, బి-5, బి-6, బి-9, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఎన్నో ఉంటాయి. అలాగే, పచ్చి మిరపకాయలలో ఉండే క్యాప్సైసిన్ అనే సమ్మేళనం నొప్పులను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. పచ్చి మిరపకాయలు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా భావిస్తారు మన పూర్వీకులు. అవును.. నిజంగానే పచ్చి మిర్చి కడుపు సంబంధిత సమస్యలకు బలేగా పనిచేస్తుంది. చాలా మంది వర్షాకాలంలో ఎసిడిటీ, మలబద్ధకం వంటి అనేక సమస్యలతో బాధపడు తుంటారు. వారు పచ్చి మిరపకాయలను తీసుకోవచ్చు. పచ్చిమిర్చిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పీచు జీర్ణ సమస్యలు రాకుండా కాపాడుతుంది. పచ్చిమిర్చిలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇందులో ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. అందువల్ల పచ్చి మిరపకాయలు తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. వేసవిలో చాలా మంది హీట్ స్ట్రోక్‌తో బాధపడుతుంటారు. కాబట్టి పచ్చిమిర్చి తీసుకోవడం వల్ల హీట్ స్ట్రోక్ సమస్య నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. రోజువారీ ఆహారంలో పచ్చిమిర్చి చేర్చుకోవాలనుకునే వారు రోజుకు 3 నుంచి 4 పచ్చిమిర్చి తీసుకుంటే సరిపోతుంది. అతిగా తింటే గుండెల్లో మంట వంటి సమస్యలు వస్తాయి. పైల్స్‌తో బాధపడే వారు పచ్చి మిరపకాయలు వంటి మసాలా ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

# ఈ సమస్యలున్న వారు పొరబాటున కూడా కాలీఫ్లవర్ ముట్టుకోకూడదు.. ఎందుకంటే?



కాలీఫ్లవర్‌లో ఆరోగ్యానికి మేలు చేసే అనేక విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కానీ ప్రతిరోజూ కాలీఫ్లవర్ తినడం కొంతమందికి కొన్ని రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అందుకే ఈ సమస్యతో బాధపడేవారు కాలీఫ్లవర్ తినకుండా దూరంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు గ్యాస్, ఎసిడిటీ సమస్యలతో బాధపడుతుంటే క్యాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. క్యాలీఫ్లవర్‌లో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలను పెంచుతాయి. అలాగే మీరు థైరాయిడ్ సమస్యలతో బాధపడుతుంటే కాలీఫ్లవర్ తినకండి. ఇది మీ సమస్యలను మరింత పెంచవచ్చు. కాలీఫ్లవర్ తినడం వల్ల థైరాయిడ్ గ్రంథి అయోడిన్‌ను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల సమస్యలు తలెత్తుతాయి. కాలీఫ్లవర్ ముఖ్యంగా 3, %4 హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి, థైరాయిడ్ రోగులు కాలీఫ్లవర్ వినియోగాన్ని తగ్గించాలి. మీకు గాల్ బ్లాడర్, కిడ్నీలో రాళ్లు ఉన్నట్లయితే కాలీఫ్లవర్ తినకపోవడమే మంచిది. కాలీఫ్లవర్‌లో క్యాల్షియం ఉంటుంది. ఇది రాళ్ల సమస్యను పెంచుతుంది. అలాగే మీకు రక్తం గడ్డకట్టే సమస్యలు ఉంటే కాలీఫ్లవర్ తినవద్దు. కాలీఫ్లవర్‌లో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలోని రక్తాన్ని చిక్కగా చేస్తుంది. కాబట్టి ఇలాంటి వారు కాలీఫ్లవర్ అస్సలు తినకూడదు. గర్భధారణ సమయంలో కాలీఫ్లవర్ తినకూడదు. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా గర్భధారణ సమయంలో గ్యాస్, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి క్యాలీఫ్లవర్‌ను నివారించడం చాలా ముఖ్యం.




## ఉదయాన్నే ఖాళీకడుపుతో ఇవి రెండంటే రెండే ఆకులు తినడం అలవాటు చేసుకోండి..! క్రమంగా మ్యాజిక్ చూస్తారు..



తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. సీజనల్ వ్యాధులను దూరం చేయడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. తులసి ఆకులను తినటం వల్ల మనసును ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. తులసి ఆకులు పళ్లు, చిగుళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. తులసి ఆకుల రసం లేదా కషాయాన్ని నోటితో పుక్కిలించి ఉమ్మేయటం వల్ల నోటి నుంచి వచ్చే వాసన తగ్గిపోతుంది. వర్షాకాలంలో తులసి ఆకులను తినడం వల్ల శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శ్వాసకోశ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల దానిలోని పోషకాల వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఆకలిని నియంత్రించడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పరగడుపునే తులసి ఆకులను తినటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. అంతేకాదు, తులసిలోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. రక్తపోటును తగ్గించి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? డయాబెటిస్ రోగానికి చేరువైనట్లే..



ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మధుమేహం (డయాబెటిస్) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మధుమేహం ముందు పరిస్థితిని అంటే.. రోగం ప్రారంభానికి ముందు ప్రీడయాబెటిస్ అని పిలుస్తారు. మధుమేహం ప్రారంభ దశలో రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి.. క్రమంగా పెరుగుతుంటాయి.. అయితే.. ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది మధుమేహం ప్రారంభ సంకేతం.. ఈ దశలో సరైన చర్యలు తీసుకుంటే, ఈ వ్యాధిని నివారించడం సాధ్యమవుతుంది. వైద్య నిపుణుల ప్రకారం.. ప్రీడయాబెటీస్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ లేకుండా పోయే అవకాశం ఉంది.. ఇది తరువాత టైప్ 2 మధుమేహం రూపాన్ని తీసుకోవచ్చు.. సరైన సమయంలో గుర్తించడం ద్వారా డయాబెటిస్ ను నియంత్రించవచ్చు. సరైన వైద్యాన్ని తీసుకోవచ్చు.. ప్రీడయాబెటిస్ లక్షణాలు: ప్రీడయాబెటిస్ లక్షణాలు తరచుగా చాలా తక్కువగా ఉంటాయి.. ప్రజలు సాధారణంగా వాటిని విస్మరిస్తారు. కానీ అలసట, తరచుగా దాహం, ఆకలి పెరగడం, బరువులో అవాంఛనీయ మార్పులు వంటి చిన్న చిన్న సమస్యలపై శ్రద్ధ పెట్టాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడం, తరచుగా పుండ్లు కావడం, చూపు స్పష్టంగా లేకపోవడం, గాయాలు, దెబ్బలు త్వరగా మానకపోవడం కూడా ప్రీడయాబెటిస్ సంకేతాలే.. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే రక్తంలో చక్కెరను తనిఖీ చేయాలి. సమయానుకూలంగా పరీక్షలు చేయించుకోవడం - జీవనశైలిలో మార్పులు తప్పనిసరి.. ఇంకా, మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వారి కుటుంబంలో మధుమేహం ఉన్నా.. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పరీక్షించడం అవసరం. రెగ్యులర్ పరీక్షల ద్వారా, ప్రీడయాబెటిస్‌ను గుర్తించడం మాత్రమే కాకుండా దానిని సకాలంలో నియంత్రించవచ్చు. ప్రిడయాబెటిస్ రిస్క్ నుంచి ఇలా బయటపడండి: ఆరోగ్యకరమైన ఆహారం, పండ్లు, కూరగాయలు, గింజలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె అధికంగా ఉండే ఆహారం ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మరింత చురుకుగా ఉండటం, బరువు తగ్గడం, ధూమపానం మానేయడం, అవసరమైన మేరకు మందులు తీసుకోవడం ద్వారా ప్రిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు..

## మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు



మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

## సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!



సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.

# హర్మన్ ప్రీత్ కు అరుదైన గౌరవం

## స్పోర్ట్స్

వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్?కు అరుదైన గౌరవం దక్కనుంది. జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఆమె మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల భారత మహిళల జట్టుకు వన్డే వరల్డ్?కప్ అందించిన తొలి కెప్టెన్?గా హర్మన్ చరిత్రలోకెక్కింది. దీంతో ఆమె గౌరవార్థం ఈ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు జైపూర్ వ్యాక్స్ మ్యూజియం వ్యవస్థాపకులు అనూప్ శ్రీవాస్తవ తెలిపారు. టీమ్‌ఇండియా వరల్డ్?కప్ విజయానికి ఈ విగ్రహాన్ని అంకితం ఇవ్వనున్నట్లు శ్రీవాస్తవ పేర్కొన్నారు. 'భారత మహిళల క్రికెట్ జట్టుకు వరల్డ్?కప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మైనపు విగ్రహాన్ని జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నాం. ఈ విగ్రహాన్ని మహిళల ప్రపంచకప్ విజయానికి అంకితం ఇస్తాం. ఆమె క్రికెట్?కు సేవలు అందించడమే కాదు, ఈ గెలుపుతో మహిళా సాధికారతకు తోడ్పడింది. మేం ప్రముఖ వ్యక్తులను మాత్రమే కాదు, హర్మన్?లా భవిష్యత్? తరానికి స్ఫూర్తినిచ్చే వాళ్ల విగ్రహాలు కూడా పెడతాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంది' అని శ్రీవాస్తవ తెలిపారు. దీంతో జైపూర్‌లోని నహర్‌గఢ్ కోటలో ఉన్న ఈ మ్యూజియంతో మార్చి 8, 2026న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు హర్మన్ మైనపు విగ్రహం ఆవిష్కరించనున్నారు. కాగా, ఈ మ్యూజియంలో ఇప్పటికే ఎంఎస్ ధోని, సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్ల మైనపు విగ్రహాలు ఉన్నాయి. తాజా విగ్రహంతో,



ప్రపంచ కప్ విజేతలు ధోనీ, హర్మన్? ఇద్దరు కెప్టెన్ల విగ్రహాలు ఉండనున్నాయి. వీటితోపాటు ఇదే మ్యూజియం కల్పనా చావ్లా, సైనా నెహ్వాల్, మదర్ థెరిసా, రాజమాత గాయత్రి దేవి, హాది రాణి వంటి మహిళా విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇక ఈ లిస్ట్?లో హర్మన్‌ప్రీత్ కౌర్ చేరనుంది. 2025 వరల్డ్?కప్ ఫైనల్?లో సౌతాఫ్రికాపై భారత్ 52 పరుగుల తేడాతో నెగ్గి ఛాంపియన్?గా నిలిచింది. 52ఏళ్ల వరల్డ్?కప్ హిస్టరీలో భారత్? ట్రోఫీని అందుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ వరల్డ్?కప్ టోర్నమెంట్?లో హర్మన్ తన కెప్టెన్సీ స్కిల్స్?తో ఆకట్టుకుంది. ప్రత్యర్థుల అంచనాలకు అందని వ్యూహాలతో దెబ్బ తీసింది. ఫైనల్?లో షెఫాలీ వర్మ బౌలింగ్ అందుకు నిదర్శనం. ఈ విషయాన్ని సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ కూడా మ్యాచ్ అనంతరం అంగీకరించింది. ఇలాంటి వ్యూహాలతో హర్మన్ తనదైన మార్క్ చూపించి భారత్?ను ఛాంపియన్?గా నిలపడంలో తనవంతు పాత్ర పోషించింది. ఇక భారత్?కు (పురుషుల, మహిళల) వన్డే వరల్డ్?కప్ అందించిన మూడో కెప్టెన్?గా హర్మన్ రికార్డు సాధించింది. ఇప్పటికే పురుషుల జట్టు రెండుసార్లు (1983 కపిల్ దేవ్, 2011 మహేంద్రసింగ్ ధోనీ) విజేతగా నిలవగా, తాజాగా మహిళల జట్టును హర్మన్ విజేతగా నిలిపింది.

## హారిస్ రౌఫ్ మూల్యాన్ని చెల్లించుకున్నాడు

సెప్టెంబర్ లో జరిగిన ఆసియా కప్ సమయంలో క్రికెట్ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు ఐసీసీ చర్యలు చేపట్టింది. భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ లపై ఐసీసీ చర్యలు తీసుకుంది. ఆసియా కప్ టోర్నమెంట్ సమయంలో 4 డీమెరిట్ పాయింట్లు రావడంతో హారిస్ రౌఫ్‌ను 2 వన్డే మ్యాచ్‌ల నుండి సస్పెండ్ చేసినట్లు ప్రకటించింది. పాక్ పేసర్ రౌఫ్ కు భారత్ తో జరిగిన 2 వేర్వేరు ఘటనలకుగాను 30-30 శాతం జరిమానా విధించారు. దీనితో పాటు దక్షిణాఫ్రికాతో మంగళవారం ప్రారంభమైన వన్డే సిరీస్ లో 2 మ్యాచ్ ల నుండి హారిస్ రౌఫ్‌ను నిషేధించారు. నవంబర్ 6న జరిగే రెండో మ్యాచ్ లో కూడా అతను ఆడేందుకు అవకాశం లేదు. హారిస్ రౌఫ్ కు ఈ 2 ఘటనలకు గాను నాలుగు డీమెరిట్ పాయింట్లు వచ్చాయి. వీటిని ఐసీసీ నిబంధనల ప్రకారం 2 సస్పెన్షన్ పాయింట్లుగా మార్చింది. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ పై మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది ఐసీసీ. సూర్య సైతం క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించినట్లు భావించింది. భారత కెప్టెన్ పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు సంఘీభావం తెలుపుతూ భారత సాయుధ దళాలకు మద్దతు ఇచ్చాడు. జస్ప్రీత్ బుమ్రాపై కూడా ఒక డీమెరిట్ పాయింట్ విధించారు. ఎందుకంటే పాక్‌తో జరిగిన ఫైనల్లో రౌఫ్ ను ఔట్ చేసిన తర్వాత అతను 'విమానం కూలిపోయింది' అని సైగ చేశాడు. సూర్యకుమార్ చేసిన వ్యాఖ్యలపై 30 శాతం జరిమానా విధించింది. ఈ వార్తను మొదట సెప్టెంబర్ 26న పిటిఐ రిపోర్ట్ చేసింది. సెప్టెంబర్ 14న జరిగిన మ్యాచ్ లో విమానం కూలిపోవడాన్ని సూచించే అభ్యంతరకరమైన సంజ్ఞలు చేసినందుకు హారిస్ రౌఫ్ తప్పు చేసినట్లు ఐసీసీ తేల్చింది. రౌఫ్ ఆపరేషన్ సింధూర్ లో భారత సైనిక చర్యను ఎగతాళి చేశాడు. ఈ ఘర్షణలో 6 భారత యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్తాన్ చేసిన వాదనకు మద్దతు తెలిపాడు. సెప్టెంబర్ 28న బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు భారత అభిమానులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తూ, రౌఫ్ అదే సంజ్ఞను మరోసారి చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ కు కూడా ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. భారత ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ ను ఎలాంటి జరిమానా లేదా డీమెరిట్ పాయింట్ విధించలేదు. ఫర్హాన్ భారత్ పై హాఫ్ సెంచరీ చేసిన తర్వాత బ్యాట్ తో తుపాకీని కాల్చినట్లు సంజ్ఞ చేస్తూ సంబరాలు చేసుకున్నాడు. సెప్టెంబర్ 14, 2025న 'సూర్యకుమార్ యాదవ్ (భారత్) ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని నిబంధన 2.21 ను ఉల్లంఘించాడు. ఇది క్రీడల ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనకు సంబంధించినది. సూర్య మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధిస్తున్నాం. 2 డీమెరిట్ పాయింట్లు ఇస్తున్నామని' ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. దీని ప్రకారం 'సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది. అతనికి ఒక డీమెరిట్ పాయింట్ విధించాం' అని పేర్కొంది. 'హారిస్ రౌఫ్ (పాకిస్తాన్) కూడా ఇదే తప్పిదానికి పాల్పడినట్లు తేలింది.



## రంజీ ట్రోఫీలో వైభవ్ సూర్యవంశీకి చేదు అనుభవం

రంజీ ట్రోఫీ 2025-26లో బీహార్ తరపున ఆడుతున్న కేవలం 14 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఒక్కసారిగా దేశ దృష్టిని ఆకర్షించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో రెడ్ బాల్ (టెస్ట్ ఫార్మాట్) క్రికెట్‌ను తలదన్నేలా టీ20 స్టైల్‌లో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 67 బంతుల్లో 97 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన సెంచరీ రికార్డును నెలకొల్పే సువర్ణావకాశాన్ని కేవలం 7 పరుగుల తేడాతో కోల్పోయి నిరాశ చెందాడు. బీహార్‌కు చెందిన 14 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ, మేఘాలయతో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో సంచలనాత్మక ఇన్నింగ్స్ ఆడాడు. వర్షం కారణంగా ఆలస్యమైన ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 67 బంతులు ఎదుర్కొని 97 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 9 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఫోర్లు, సిక్సర్ల ద్వారానే ఆయన 60 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్‌లో గనుక వైభవ్ సెంచరీ పూర్తి చేసి ఉంటే, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ చరిత్రలో సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడైన భారత క్రికెటర్‌గా నిలిచి ఉండేవాడు. కేవలం 7 పరుగుల తేడాతో ఈ చారిత్రక రికార్డును సాధించే అవకాశాన్ని కోల్పోయాడు. పాట్నా గ్రౌండ్‌లో జరిగిన ఈ రంజీ మ్యాచ్‌పై భారీగా వర్ష ప్రభావం పడింది. నాలుగు రోజుల్లో మొదటి ఇన్నింగ్స్ కూడా పూర్తి కాలేదు. మేఘాలయ తమ తొలి ఇన్నింగ్స్‌ను 408 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. మొత్తం 166 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. దీనికి సమాధానంగా బ్యాటింగ్‌కు దిగిన బీహార్, కేవలం 25 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసింది. ఇందులో వైభవ్ సూర్యవంశీ చేసిన 97 పరుగులు ఉన్నాయి. మిగతా ఆటగాళ్లలో ఎవరూ 30 పరుగుల మార్కును కూడా చేరుకోలేదు. వైభవ్ అసాధారణ ప్రదర్శన ఈ ఇన్నింగ్స్‌లో ముఖ్యమైనది. రంజీ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన తర్వాత వైభవ్ సూర్యవంశీకి భారత జట్టులో చోటు దక్కింది. వైభవ్ సూర్యవంశీ ఇటీవల రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ కోసం ప్రకటించిన భారత జట్టులో ఎంపికయ్యాడు. ఈ టోర్నమెంట్ నవంబర్ 14 నుంచి ప్రారంభమవుతుంది. వైభవ్ ఈ టోర్నమెంట్‌లో ఒమన్, యూఏఈ, పాకిస్తాన్-ఎ వంటి జట్లపై ఆడే అవకాశం ఉంది. ఈ జట్టుకు జితేష్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో నెహాల్ వధేరా, రమన్ దీప్ సింగ్ వంటి ఆటగాళ్లు కూడా ఉన్నారు.

## ఉమెన్ టీమిండియాపై సినీ సెలబ్రిటీల ప్రశంసల వర్షం..

మెగాస్టార్ చిరంజీవి తన ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు. 'వరల్డ్ కప్ ఫైనల్‌లో సంచలన విజయం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టుకి అభినందనలు. ఇది కలలు కనే ప్రతి యువతి విజయం, వారిని నమ్మిన తల్లిదండ్రులు, ఉత్సాహపరిచిన ప్రతి అభిమాని విజయం. ఇలాంటి విజయాలు ఇంకెన్నో సాధించాలి'అని చిరు ట్వీట్ చేశారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ కూడా మన జట్టు విజయంపై సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రపంచ ఛాంపియన్స్‌గా నిలిచినందుకు భారత మహిళల జట్టుకి అభినందనలు. ఎంతో ధైర్యంగా పోరాడారు. ఉత్సాహంగా విజయాన్ని సొంతం చేసుకున్నారు. భారతీయులంతా మీకు సలాం చేస్తున్నారు' అంటూ ఎన్టీఆర్ ట్వీట్ చేశాడు. దీప్తి ఆల్‌రౌండ్ ప్రతిభ, షెఫాలి సూపర్ ఇన్నింగ్స్‌తో భారత్ మంచి విజయం సాధించింది. ఇప్పుడు భారతీయుల హృదయం గర్వంతో ఉప్పొంగుతుందని రాజమౌళి అన్నారు. ఇక విక్టరీ వెంకటేష్..దీనిపై మాట్లాడుతూ.. ' ఈ కిరీటాన్ని పొందడానికి మన మహారాణులు నిజంగా అర్హులు. ఇవి చాలా రేర్ మూమెంట్స్. ఈ విజయం కోసం టీమిండియా ఎంతో శ్రమించింది. భారత క్రికెట్ చరిత్రలోనే అద్భుతమైన రోజు' అని వెంకీ అన్నారు. విజయాన్ని ఎలా అందుకోవాలో టీమిండియా చేసి చూపించింది అని త్రిప్తి డిమ్రీ పేర్కొంది.

# అభిషేక్, గిల్‌పై యువరాజ్ సింగ్ ఫైర్

భిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ భారత క్రికెట్ భవిష్యత్తుగా మారిపోయారు. ఈ ఇద్దరు ఆటగాళ్లకు చాలా సారూప్యతలు ఉన్నాయి. ఒకటి వీరిద్దరు చిన్ననాటి స్నేహితులు కాగా, దాదాపు 13-14 సంవత్సరాల వయస్సు నుంచే కలిసి క్రికెట్ ఆడుతున్నారు. స్నేహితులుగా ఉండటమే కాదు, ఇద్దరు ఒకే గురువు దగ్గర చిట్కాలు నేర్చుకున్నారు. వీరి గురువు యువరాజ్ సింగ్. అయితే, తాజాగా వీరికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన తన ఇద్దరు శిష్యుల ఫొటోలను చూసిన యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. భారత జట్టు ప్రస్తుతం టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. నాల్గవ టీ20 నవంబర్ 6న గోల్డ్ కోస్ట్‌లో జరగనుంది. కానీ దానికి ముందు, అభిషేక్, శుభ్‌మాన్ సముద్రాన్ని ఆస్వాదించడానికి గోల్డ్ కోస్ట్‌కు వెళ్లారు. వారు బీచ్‌లో సరదాగా గడపడమే కాకుండా సముద్రంలోకి చొక్కా లేకుండా కూడా వెళ్లారు. అభిషేక్ శర్మ శుభ్‌మాన్ గిల్‌తో బీచ్‌లో సరదాగా గడిపిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినప్పుడు, యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు.



అభిషేక్ పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ, అతను పంజాబీలో "జుటి లావన్ దోనా దే" అని రాసుకొచ్చాడు. అంటే, "నేను మీ ఇద్దరినీ నా బూట్లతో కొడతాను" అంటూ ఫైర్ అయ్యాడు. యువరాజ్ సింగ్ తన శిష్యులను సరదాగా షూలతో కొడతానంటూ కామెంట్ చేశాడు. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇద్దరూ జట్టులో స్టార్ బ్యాటర్స్. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే బాధ్యత వారిపై ఉంది. సిరీస్‌లోని మొదటి మూడు టీ20లలో, అభిషేక్ శర్మ ఒక మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించాడు. మరోవైపు శుభ్‌మన్ గిల్ అంతగా రాణించలేదు. టీ20 సిరీస్ గెలవాలంటే భారత్ చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవాలి. ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టుకు కూడా ఇదే లక్ష్యం అవుతుంది. ఒక గురువుగా, యువరాజ్ సింగ్ కూడా తన శిష్యుడు సరదాగా గడపాలని కోరుకుంటాడు. కానీ అతను గతంలో ఒంటిచేత్తో మ్యాచ్‌లను గెలిచినట్లుగానే, భారత జట్టు తరపున సిరీస్ విజయంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాడు.



## తిరిగి టీంలోకి రిషబ్ పంత్

### దక్షిణాఫ్రికాతో టెస్ట్ జట్టు ప్రకటన

దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్ కోసం టీమ్ ఇండియాను ప్రకటించింది. రిషబ్ పంత్ తిరిగి జట్టుకు వైస్ కెప్టెన్‌గా వచ్చాడు. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత్ ఆడుతున్న మూడో టెస్ట్ సిరీస్ ఇది. బుధవారం నాడు ప్రెస్ రిలీజ్ విడుదల చేస్తూ బీసీసీఐ జట్టును ప్రకటించింది. నేషనల్ టీమ్‌తో పాటు, బోర్డు దక్షిణాఫ్రికా 'ఎ'తో 3 వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇండియా 'ఎ' జట్టును కూడా ప్రకటించింది. దీనికి తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాల్గో టెస్ట్‌లో పంత్‌కు గాయమైంది, ఇందులో అతని కాలి వేలికి ఫ్రాక్చర్ అయింది. ఆ తర్వాత అతను ఆసియా కప్, వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ ఆస్ట్రేలియా పర్యటనలకు దూరమయ్యాడు. 100 రోజులకు పైగా తర్వాత అతను తిరిగి వచ్చాడు. ఆకాష్ దీప్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. పంత్ రాకతో ఎన్ జగదీశన్ జట్టు నుంచి బయటకు వెళ్లవలసి వచ్చింది. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో ఆకాష్ దీప్ వచ్చాడు. దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ కోసం భారత్ జట్టు శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాష్ దీప్.

## డేవిడ్ బెకమ్‌కు అరుదైన గౌరవం

ఇంగ్లండ్ ఫుట్‌బాల్ దిగ్గజం డేవిడ్ బెకమ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఇంగ్లండ్ అత్యున్నత పురస్కారమైన నైట్‌హుడ్(సర్) హోదా లభించింది. ఇంగ్లండ్ కింగ్ చార్లెస్ 3 చేతుల మీదుగా మంగళవారం డేవిడ్ బెకమ్ ఈ అరుదైన గౌరవాన్ని స్వీకరించారు. విండర్స్ క్యాజిల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కింగ్ చార్లెస్-3 కత్తి అంచుతో డేవిడ్ బెకమ్ భుజాలను టచ్ చేశారు. దాంతో బెకమ్ మోకాళ్లపై కూర్చొని ఈ గౌరవాన్ని అందుకున్నారు. బెకమ్ గోల్ చేసిన అనంతరం ఇలానే మోకాళ్లపై కూర్చొని సంబరాలు చేసుకునేవారు. అదే సెలెబ్రేషన్‌ను రిపీట్ చేశారు. ఈ అరుదైన గౌరవంతో ఇక నుంచి డేవిడ్ బెకమ్‌ను సర్ బెకమ్ అని పిలుస్తారు. ఇంగ్లండ్ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకోవడంపై బెకమ్ సంతోషం వ్యక్తం చేశారు. 'నిస్సందేహంగా ఇది నాకు అత్యంత గర్వకారణమైన క్షణం. నా కెరీర్‌లో నేను ఆశించిన ఫలితాన్ని అందుకున్నాను. అందుకు నేను అదృష్టంతుడిని. అయితే నైట్ హుడ్ వంటి గౌరవాన్ని అందుకుంటానని నేను కలలో కూడా అనుకోలేదు. ఈ గౌరవం దక్కడం నిజంగా అద్భుతమే.'అని బెకమ్ ఉప్పొంగిపోయారు. 50 ఏళ్ల బెకమ్ ఫుట్‌బాల్‌లో దేశం తరపున రాణించడంతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలతో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ విశిష్ట పురస్కారం దక్కింది. ఆయన గత రెండు దశాబ్దాలుగా ఐక్యరాజ్య సమితితో కలిసి యూఎన్ఎస్ చిల్డ్రన్స్ ఫండ్ కోసం పనిచేస్తున్నారు. ముఖ్యంగా మలేరియా నిర్మూలనకు కృషి చేశారు. 2012లో లండర్ ఒలింపిక్స్ నిర్వహణ హక్కులను దక్కించుకోవడంలోనూ బెకమ్ కీలక పాత్ర పోషించారు. మూడు వేర్వేరు ప్రపంచకప్‌ల్లో గోల్ చేసిన ఏకైక ఇంగ్లీష్ సాకర్ ఆటగాడిగా బెకమ్ రికార్డ్ సాధించాడు. 1999లో మాంచెస్టర్ యునైటెడ్ జట్టు సాధించిన ప్రిమియర్ లీగ్, ఎఫ్ఏ కప్, ఛాంపియన్స్ లీగ్ విజయాల్లో బెకమ్ కీలక సభ్యుడిగా ఉన్నాడు. ఇంగ్లండ్ ఫుట్‌బాల్ టీమ్ తరపున 115 మ్యాచ్‌లు ఆడిన బెకమ్.. 59 మ్యాచ్‌లకు సారథ్యం వహించాడు. ఇంగ్లండ్ ఫుట్‌బాల్ ప్లేయర్స్ ఆల్‌టైమ్ లిస్ట్‌లో బెకమ్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. 2003లో మాంచెస్టర్ యునైటెడ్ జట్టు నుంచి తప్పుకున్న తర్వాత రియల్ మాడ్రిడ్, లాస్ ఏంజిల్స్ గెలాక్సీ, పారిస్ సెయింట్-జర్మైన్ జట్లకు ఆడాడు. ప్రస్తుతం మేజర్ లీగ్ సాకర్ జట్టు ఇంటర్ మయామికి కో ఓనర్‌గా వ్యవహరిస్తున్నారు 1998 ప్రపంచకప్ బెకమ్ కెరీర్‌లో ఓ పీడ కలగా మిగిలింది. ఈ టోర్నీలో అర్జెంటీనా ప్లేయర్ డియోగో సియోన్‌ను బెకమ్ ఉద్దేశపూర్వకంగా తన్నాడని ఆయనను మైదానం నుంచి బయటకు పంపేసారు. ఆ టోర్నీలో ఇంగ్లండ్ ఓటమిపాలైంది. ఈ ఓటమికి బెకమ్ కారణమని ఫ్యాన్స్ అప్పట్లో ఆయన దిష్టి బొమ్మను తగలబెట్టారు. భారత రత్న తరహాలోనే ఇంగ్లండ్‌లో నైట్ హుడ్ అత్యున్నత పురస్కారం.

# విశ్వేజి



## ఖరీదైన షాంపూ, ఆయిల్స్ అవసరం లేదు..

### ఇదొక్కటి చేస్తే జుట్టు అరికాళ్ల వరకు పెరుగుతుంది!

ప్రస్తుత కాలంలో అన్ని వయసుల వ్యక్తులకు ఉన్న అతిపెద్ద, అతి ముఖ్యమైన సమస్య ఏదైనా ఉందంటే అది జుట్టు ఊడిపోవడం, బట్టతల రావడం. జుట్టు సమస్యల కారణంగా చాలా మంది మానసికంగా కూడా తీవ్రంగా కుంగిపోతుంటారు. అలాంటి వ్యక్తులు తమ జుట్టు ఆరోగ్యంగా ఉండేందుకు, కుదుళ్ళు బలంగా ఉండేందుకు సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇందులో భాగంగానే జుట్టును బలంగా మార్చుకునేందుకు చాలా మంది ఖరీదైన ఆయిల్స్, షాంపూలు, కండిషనర్లు వినియోగిస్తుంటారు. అయితే వీటితో పాటు జుట్టు బలంగా, మందంగా పెరిగేందుకు మసాజ్ చేయడం కూడా చాలా ముఖ్యమట. మసాజ్ చేయడం వలన జుట్టుకు అనేక విధాల ఉపయోగాలు ఉంటాయని చెబుతుంటారు. ఆ ఉపయోగాలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. కుదుళ్ళు బలంగా మారుతాయి తలకు మసాజ్ చేయడం ద్వారా చాలా బెనిఫిట్ ఉంటుంది. అందులో ఒకటి కుదుళ్ళు బలంగా మారడం. అలాగే తల చర్మం మీద ఉన్న డెడ్ స్కిన్ సెల్స్ తొలగిపోతాయి. తద్వారా, జుట్టు పెరుగుదలకు అడ్డగించిన నూనెలు చర్మం లోపలికి చేరే అవకాశం ఉంటుంది. దీంతో కుదుళ్ళు బలంగా మారి, జుట్టు ధృడంగా తయారవుతుంది. "ప్రపంచంలోనే నెం.2 బెస్ట్ స్వీట్ ఇదే..ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి" స్ట్రెస్ తగ్గించడం కొబ్బరినూనె లేదా ఇతర నూనెలతో తల మసాజ్ చేయడం వల్ల స్ట్రెస్ తగ్గిపోతుంది. ఇది, జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, హెయిర్ ఫాల్‌ను తగ్గించి, మానసిక శాంతిని కలిగిస్తుంది. దీంతో ఎలాంటి పనులనైనా ప్రశాంతంగా చేసుకోవచ్చు. అలాగే ఆరోగ్యకరమైన జుట్టు మీ సొంతం అవుతుంది. "బర్డ్ ఫ్లూ రాకుండా.. ఈ పద్దతిలో చికెన్ పచ్చడి చేసుకుంటే నెలరోజులు తినొచ్చు టేస్ట్ అద్భుతంగా ఉంటుంది" పొడవాటి జుట్టు పెరుగుదల తలపై మసాజ్ చేయడం వల్ల జుట్టు బాగా పెరుగుతుంది. ఎందుకంటే తలపై మసాజ్ చేయడం వల్ల హెయిర్ ఫోలికల్స్ బాగా బలపడతాయి. తద్వారా జుట్టు మందంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది. దీంతో పాటు బలంగా తయారవుతుంది. పొడవాటి జుట్టు "అబ్బాయిలు ఎక్కువగా బ్యాంకాక్ అందుకే వెళ్తారట.. కారణం తెలిస్తే మీరు ఇప్పుడే బయల్దేరుతారు!" జుట్టు కుదుళ్లను క్రమంగా మసాజ్ చేస్తే, ఆరోగ్యకరమైన జుట్టును సాధించవచ్చు. అలాగే పొడవాటి జుట్టు మీ సొంతం అవుతుంది. మసాజ్ చేసేటప్పుడు ముఖ్యంగా కొబ్బరినూనె, ఆముదం, జోజోబా లేదా ఆర్గాన్ నూనెలు ఉపయోగించడం ఉత్తమం. ఇవి సహజ ఆయిల్స్ కావడంతో, జుట్టుకు విటమిన్లు, ఫ్యాటీ యాసిడ్స్ అందించి మంచి హైడ్రేషన్ అందిస్తాయి. కొబ్బరినూనె: ఇందులో ఉన్న కొవ్వు యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు మంచి హైడ్రేషన్ అందించి, స్ప్లిట్ ఎండ్ సమస్యను నివారిస్తుంది. ఆముదం నూనె: రైసినోలిక్ యాసిడ్ వల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు పెరుగుదల కోసం అనుకూలంగా ఉంటుంది. జోజోబా ఆయిల్: ఇది తలలో మాయిశ్చర్‌ను సమతుల్యం చేస్తుంది. చుండ్రు నివారణకు సహాయపడుతుంది. ఆర్గాన్ ఆయిల్: ఇందులో ఉండే విటమిన్ %జు%, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టుకు సహజ మెరుపును కలిగిస్తాయి. మసాజ్ ఎలా చేయాలి? మసాజ్ సరిగ్గా చేయాలంటే, ముందుగా నూనెను గోరువెచ్చగా వేడి చేయాలి. తర్వాత, రెండు అరచేతుల్లో నూనె తీసుకుని, మృదువుగా కుదుళ్లను మసాజ్ చేయాలి. అధిక ఒత్తిడి చేయకుండా, నెమ్మదిగా, చేతి వేళ్లతో మసాజ్ చేయాలి. సర్క్యులర్ మోషన్‌లో, స్కాల్ప్‌పై నొక్కుతూ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. ఈ విధంగా పది నిమిషాలు మసాజ్ చేసిన తర్వాత, గోరువెచ్చని నీటిలో ముంచిన టవల్‌తో జుట్టును మూసుకొని, 30 నిమిషాలు ఉంచి, తర్వాత తలస్నానం చేయాలి. అంతే మంచి మసాజ్ సిద్ధమైనట్లే.

## రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు..



ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు.. పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.

**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

## డయాబెటిస్ రోగులకు వరం.. రోజూ నాలుగు ఈ ఆకులు తింటే అద్భుత ప్రయోజనం!

భారతీయ వంటకాలలో కరివేపాకుది ఒక ప్రత్యేక స్థానం. దీనిని సువాసన కోసం, రుచి కోసం విరివిగా వాడుతుంటారు. అయితే, కరివేపాకు కేవలం రుచి, సువాసనకే పరిమితం కాదు, ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా, డయాబెటిస్ (మధుమేహం) రోగులకు ఇది ఒక వరమని చెప్పవచ్చు. %ూశ్రీంశీ =ము౦% ప్రముఖ నటుడుతో క్రికెటర్ భార్య ఎఫైర్.. పెళ్లికి ముందే ప్రెగ్నెంట్ డయాబెటిస్ అంటే ఏమిటి? డయాబెటిస్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. మన శరీరం ఆహారాన్ని శక్తిగా మార్చే ప్రక్రియలో లోపం ఏర్పడినప్పుడు ఇది వస్తుంది. మనం తిన్న ఆహారంలోని గ్లూకోజ్ ను శక్తిగా మార్చడానికి ఇన్సులిన్ అనే హార్మోన్ అవసరం. డయాబెటిస్ ఉన్నవారిలో, శరీరం తగినంత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం లేదా ఉత్పత్తి చేసిన ఇన్సులిన్ ను సరిగా ఉపయోగించుకోలేకపోవడం జరుగుతుంది. దీనివల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగిపోతాయి. కరివేపాకు ఎలా సహాయపడుతుంది? కరివేపాకులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీనిలో ఉండే కొన్ని ప్రత్యేక గుణాలు డయాబెటిస్ రోగులకు



ఎంతో మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: కరివేపాకులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. అంతేకాకుండా, కరివేపాకు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది: శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవడాన్ని 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' అంటారు. కరివేపాకు ఈ ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను తగ్గించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. దీనివల్ల శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. %ూశీఞవతీవస దీఎ% యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షిస్తాయి. డయాబెటిస్ రోగులలో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి కరివేపాకు వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: డయాబెటిస్ తరచుగా జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కరివేపాకు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది: కరివేపాకు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, డయాబెటిస్ రోగులకు ఇది చాలా ముఖ్యం. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: కరివేపాకులోని ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది, ఇది డయాబెటిస్ నిర్వహణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# మార్కెట్

## ఐఐటీ హైదరాబాద్‌తో కోలిండియా జట్టు

హైదరాబాద్ : పర్యావరణహిత, ఉద్గార రహిత బొగ్గు, ఇంధనాలపై పరిశోధనలకోసం ఐఐటీ హైదరాబాద్‌తో కోల్ ఇండియా కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ.98 కోట్ల గ్రాంట్‌తో సెంటర్ ఆఫ్ క్లీన్ కోల్ ఎనర్జీ అండ్ నెట్ జీరో(క్లీన్జ్) సంస్థను ఐఐటీహెచ్‌లో నెలకొల్పేందుకు ఇరు సంస్థలు జట్టుకట్టాయి. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర బొగ్గుశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి సమక్షంలో కోలిండియా సీఎండీ పీఎం ప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర బీఎస్ మూర్తిలు పరస్పర ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఖర్చు తగ్గాలి: సింగరేణి సీఎండీ.. బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే సంక్షేమం సాధ్యమని, ఉద్యోగుల పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిన అవసరముందని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణిభవన్‌లో 38వ స్ట్రక్చర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సింగరేణి బొగ్గు విక్రయ ధరలు కోల్ ఇండియా, విదేశీ బొగ్గు కన్నా అధికంగా ఉన్నాయని, దీంతో ఈ బొగ్గుకు డిమాండ్ క్రమంగా పడిపోతున్నదని, ఇది ఆందోళనకరమన్నారు.




## రూపాయి పయనమెటు..

### సుంకాల మోతతో కరెన్సీకి మరిన్ని చిల్లులు పడే అవకాశం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న రక్షణాత్మక చర్యలు ఇతర దేశాల పాలిట శాపంగా మారుతున్నాయి. పలు దేశాలపై ప్రతికూల సుంకాలు విధింపుతథ్యమని హెచ్చరికలు జారీ చేయడంతో ఆయా దేశాలు బెంబేలెత్తుతున్నాయి. ఈ సుంకాల పెంపుతో దేశీయ పెట్రోకెమికల్స్, ఫార్మా ఎగుమతులపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నాయి. ఈ దెబ్బకు కరెన్సీ తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావచ్చునని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. టారిఫ్ సెగతో అనూహ్యంగా అమెరికా కరెన్సీ డాలర్ విలువ బలపడుతుండటంతో దీంతో రూపాయి విలువ మరింత దిగజారుతున్నది. గడిచిన నెల రోజుల్లో డాలర్ విలువ 10 శాతం వరకు బలపడటంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురికావాల్సి వస్తున్నదని, ఇది ఏ మాత్రం మంచిదికాదని, ముఖ్యంగా రూపాయి విలువ మరింత దిగజారుతున్నదని వెల్లడించారు. కరెన్సీ పతనమవుతుండటంతో దిగుమతి చేసుకునే వస్తువులకు అధికంగా చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఇది పెద్ద దెబ్బలాంటిదని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా దేశీయ వినిమయంలో 80 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు ఇది ఎదురుదెబ్బ. డాలర్ బలపడిన లేదా పతనం చెందిన ఇతర దేశాల కరెన్సీలకు ముచ్చెమటలు తప్పవని హెచ్చరిస్తున్నారు. మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాన్ని విధించబోతున్నట్లు ఇప్పటికే ట్రంప్ ప్రకటించారు. అమెరికా దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న టారిఫ్ కంటే భారత్ దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న టారిఫ్ అధికంగా ఉండటంతో ఇటీవల ట్రంప్ హెచ్చరికలు జారీచేశారు. ఒకవేళ సుంకాలను తగ్గించకపోతే మీమీద ప్రతికార సుంకాలను విధించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన భారత్..అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న పన్నును తగ్గించేయోచనలో ఉన్నది. పసిడి ధరలు కూడా.. ట్రంప్ దెబ్బతో అతి విలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. ఇదే క్రమంలో బంగారం, వెండి ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. ప్రస్తుతం వెండి రూ.93 వేల నుంచి రూ.97 వేల స్థాయిలో కదలాడుతున్నది. త్వరలో కిలో వెండి ఏకంగా రూ.1.15 లక్షలకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నారు. అలాగే రూ.87 వేల స్థాయిలో కదలాడుతున్న బంగారం సమీప భవిష్యత్తులో రూ.90 వేలను తాకే అవకాశాలున్నాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 2,900 డాలర్ల నుంచి 2,940 డాలర్ల స్థాయిలో కదులుతున్నది. ఒకవేళ 3 వేల డాలర్లను దాటితే దేశీయంగా రూ.90 వేల నుంచి లక్షకు చేరుకునే ఆస్కారం ఉన్నదని విశ్లేషకులు అంటున్నారు. సుంకాల విధింపు నిర్ణయంతో ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఇదే సమయంలో బిట్‌కాయిన్ ధర 3 శాతం పడిపోయింది.

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం

## పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



అమరావతి,నవంబర్5 : ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డ్‌లు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టార్‌పాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# జిల్లాల పునర్ వ్యవస్థీకరణ

## మరోమారు కేబినేట్ కమిటీ భేటీ

## చంద్రబాబుకు తుది నివేదిక అందించే యత్నం

అమరావతి,నవంబర్5 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. మంత్రుల బృందం సమావేశంలో చర్చించిన అంవాలతో తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి

# చట్నీ మీదపడిందన కోపం

## వ్యక్తిని కిరాతకంగా హత్య చేసిన నలుగురు

హైదరాబాద్,నవంబర్5 : బట్టలపై చట్నీ పడిందనే చిన్న కారణంతో ఒక వ్యక్తిని నలుగురు యువకులు అతి కిరాతకంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఉప్పల్ కల్యాణపురి నివాసి మురళీ కృష్ణ(45) సోమవారం నాడు పని మీద ఎల్బీనగర్ వెళ్లాడు. అనంతరం రాత్రి ఇంటికి వెళ్లేందుకు కారులో వెళ్లున్న వారిని లిఫ్ట్ అడిగాడు. ఆ కారులో నలుగురు యువకులు ఉన్నారు. అయితే, మార్గం మధ్యలో వారికి ఆకలి వేయడంతో ఉప్పల్‌లోని ఓ టిఫిన్ సెంటర్ దగ్గర వారంతా టిఫిన్ చేయడానికి ఆగారు. అయితే, అక్కడ అనుకోకుండా మురళీ కృష్ణ ప్లేట్‌లోని చట్నీ ఒక యువకుడిపై పడింది. దీంతో ఆ యువకులు మురళీ కృష్ణతో గొడవకు దిగారు. బలవంతంగా అతడిని కారులోకి ఎక్కించుకుని సుమారు రెండు గంటలపాటు కారులోనే తిప్పుతూ చిత్ర హింసలకు గురి చేశారు. అంతేకాకుండా, నాచారం సమీపంలోని ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో అతడిని విచక్షణారహితంగా పొడిచారు. నిందితుల నుంచి తప్పించుకునేందుకు మురళీ కృష్ణ ప్రయత్నించి చివరికి తన ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనపై కేసు నమోదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

## తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష



అమరావతి,నవంబర్5 : ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి  పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే పక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు..

# బీహార్‌లో మహిళా ఓట్లపైనే గురి

బీహార్ రాష్ట్రం కొన్నేళ్లుగా నిరుద్యోగంతో అల్లాడుతుండగా ఎన్నికల జాతరలో నాయకులు, పార్టీలు ఇచ్చిన హామీల జల్లు నిరుద్యోగ యువతకు ఏమాత్రం ఊరట కలిగించడం లేదు. ఈ సమస్యను అంతగా పట్టించుకోని పాలక వర్గాలు, విపక్షాలు మహిళల ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికి ఆకర్షణీయ పథకాలను ప్రకటిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మహిళల ఓట్లు ఎంతవరకు గెలుపును నిర్ణయిస్తుందన్నదే ప్రశ్న. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించిన వెంటనే ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ రాష్ట్రంలోని 21 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బు జమ అయ్యేలా మొత్తం రూ. 2100 కోట్లు బదిలీ చేశారు. ఇది ప్రతి మహిళా ఓటరుకు రూ. 10 వేలు వంతున ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద ఆర్థిక సాయం చేయడమే. ఈ పథకాన్ని గత సెప్టెంబర్ నెలాఖరులో ప్రధాని మోడీ ప్రారంభించారు. దీనికి దీటుగా విపక్షం ఆర్‌జెడి తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చేలా ఓటు వేస్తే ఆర్థికంగా బలహీనులైన, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతి మహిళకు నెలకు రూ. 2500 వంతున ఆర్థికసాయం అందేలా 'మై బహిన్ మాన్ యోజన' పథకాన్ని అమలు చేస్తామని హామీ ప్రకటించడం విశేషం. జిల్లా పర్యాటక గైడ్లు క్రీడా వస్తువులు జిల్లా వార్తలు రాశిఫలాల క్యాలెండర్లు అంతర్జాతీయ వార్తలు ఆన్‌లైన్ వార్తలు ఫోటోగ్రఫీ పరికరాలు ఈ రెండు భారీ ప్రకటనలు బీహార్ మహిళలపట్ల తమకున్న అచంచలమైన నిబద్ధతను చాటి చెబుతున్నాయి. కులగతిశీలత, పితృస్వామ్యంతో నిండిన రాష్ట్రంలో స్త్రీలను స్వతంత్రంగా చూసుకోవడం చాలా విడ్డూరంగా ఉంటోంది. ఈ విషయంలో ప్రతి నియోజకవర్గం రెండుగా చీలిపోవడం ఆశ్చర్యం కాదు. 2014 నుంచి మహిళల కేంద్రంగా ఓటు బ్యాంకు కొల్లగొట్టడానికి ప్రత్యేకంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగని మహిళల ఓట్లే విజయావకాశాలను నిర్ణయిస్తాయని కాదు. బీహార్‌లోని మహిళలు తమ అభ్యర్థి ఎవరో ఎంచుకుని ఓటేసే స్వతంత్రత కూడా లేదు. నితీశ్ కుమార్ మొదటిసారి 2005 లో ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి మహిళలను ఆకర్షించే పథకాలతో మహిళా కేంద్రీకృత రాజకీయాలనే నడుపుతున్నారు. ఫలితంగానే 2010 అసెంబ్లీ ఎన్నికల్లో బీహార్ చరిత్రలో మొట్టమొదటిసారి మహిళా ఓటర్లు పోటెత్తారు. మహిళా ఓటింగ్ 54.5% ఉండగా, పురుషుల ఓటింగ్ 51.1% మాత్రమే ఉంది. ఈ వ్యత్యాసం జాతీయంగా 2019 ఎన్నికల్లో తీరింది. అయితే విచిత్రమే మంటే ఈసారి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తుది జాబితాలో లేని 47 లక్షల ఓటర్లలో 16 లక్షల మంది మహిళా ఓటర్లే ఉండడం ప్రత్యేకంగా గమనించవలసి ఉంది. మరిన్ని కనుగొనండి టెక్నాలజీ ట్రెండ్స్ వ్యాపార వార్తల సబ్‌స్క్రిప్షన్ జాతీయ వార్తలు జిల్లా వార్తలు రాజకీయ విశ్లేషణ కోర్సులు సినిమా టిక్కెట్లు సంపాదకీయ వ్యాసాలు క్రీడా వార్తలు వార్తల సబ్‌స్క్రిప్షన్ జ్యోతిష్య సేవలు ఇదిలా ఉండగా 2023 లో బీహార్ ప్రభుత్వం నిర్వహించిన కులాల సర్వే రాజకీయ వైఖరులను శాశ్వతంగా మార్చివేసింది. ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులను నిర్ణయించడానికి వాస్తవంగా ఏ పార్టీలకూ ఆయా కుల సముదాయాల కచ్చితమైన సంఖ్యాబలం ఎంతో అవసరం లేదు. కానీ వెల్లడవుతున్న అంశాలను పరిశీలిస్తే కొన్ని అంచనాలు తెరపైకి వస్తున్నాయి. వెనుకబడిన తరగతుల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఇబిసి) జనాభాలో 36 శాతం ఉండగా, చాలా వెనుకబడిన ఇతర తరగతులు (ఒబిసి)తో కలుపుకుని 60% వరకు ఉన్నారు. ఇందులో 'పెద్దల'కు తప్పనిసరిగా సర్దుబాటు చేయాల్సిందే. ఇబిసిలను గమనిస్తే 'మహాఘట్‌బంధన్ (ఎంజిబి)'లోనే వికాస్‌షీల్ ఇన్సాన్ (విఎస్ఐపి) కె చెందిన ముకేష్ సహానీ, డిప్యూటీ సిఎం పదవికి తప్పనిసరి అయ్యారు. 2020లో కులాల సర్వేకు ముందు ఆయనకు నిరాకరించినప్పటికీ, తరువాత ఇవ్వక తప్పలేదు. దీన్ని బట్టి, ఇబిసి, ఒబిసి వర్గాల నిర్ణయాలు ఈ ఎన్నికల్లో కీలక పాత్ర వహిస్తాయని తెలుస్తోంది.


# కబడ్డీ ప్లేయర్ దారుణ హత్య..

# బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటన


ఛండీగఢ్: పంజాబ్ లోని లుధియానా జిల్లాలో సమ్రాలా బ్లాక్‌లో కబడ్డీ ఆటగాడు గుర్విందర్ సింగ్‌ను ఆగంతకులు కాల్చి చంపారు. ఈ హత్యకు బాధ్యత వహిస్తూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ అన్మోల్ బిష్ణోయ్ పేరున సోషల్ మీడియాలో పోస్ట్ వెలువడింది. గుర్విందర్ సింగ్‌ను తమ గ్యాంగ్ కు చెందిన కరణ్, తేజ్ చక్ హత్యచేశారని వెల్లడించింది. పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇక, అక్టోబర్ 31న లుధియానాకు చెందిన తేజ్‌పాల్ సింగ్ అనే 26 ఏళ్ల కబడ్డీ ఆటగాడు కూడా హత్యకు గురయ్యాడు. తేజ్‌పాల్ స్నేహితులే అతన్ని హత్య చేశారని పోలీసులు వెల్లడించారు. కొన్ని రోజుల వ్యవధిలోనే ఇద్దరు కబడ్డీ ఆటగాళ్లు హత్యకు గురికావడం రాష్ట్రంలో సంచలనం మారింది.

# భారత్‌పై ట్రంప్ ఘాటు దెబ్బ..

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేత



న్యూఢిల్లీ : వచ్చే నెల నుంచి భారత్, రష్యా నుంచి ముడిచమురు దిగుమతిని నిలిపివేస్తుంది. నేరుగా రష్యా క్రూడాయిల్ రాక మనకు ఆగిపోతుంది. రష్యా ప్రముఖ చమరు కంపెనీలు రోస్‌నెఫ్ట్, లూకాయిల్‌పై అమెరికా భారీ స్థాయి ఆంక్షలు విధించిన తరువాత దీని ప్రభావం భారత్‌పై పడింది. అనివార్యంగా ఈ కంపెనీల నుంచి ముడిచమురు దిగుమతిని నిలిపివేయాల్సిన చక్రబంధం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఈ నెల చివరి నుంచి రష్యా ముడిచమురు దిగుమతిని తగ్గించుకుంటూ వచ్చే నెల నాటికి పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు వెల్లడైంది. ఈ ఏడాది చివరి నాటికి రష్యా చమురును భారత్ పూర్తి స్థాయిలో నిలిపివేస్తుందని ట్రంప్ పదేపదే చెపుతూ వచ్చారు. రష్యా కంపెనీలపై ట్రంప్ ఆంక్షలు ఈ నెల 21 నుంచి అమలులోకి వస్తాయి. దీనితో ఆయా కంపెనీలపై ఆధారపడే పలు దేశాలు ఇకపై వేరే మార్గాలను వెతుక్కునే పరిస్థితి ఏర్పడింది. ఇది అంతర్జాతీయ స్థాయిలో చమురు సరఫరా గొలుసుకట్టు వ్యవస్థకు కుదేలు కానుంది. మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ ఈ-పేపర్ యాక్సెస్ క్రీడా వస్తువులు క్రీడా వార్తలు వ్యాపార వార్తల సబ్‌స్క్రిప్షన్ వీడియో స్ట్రీమింగ్ సేవలు బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ లైఫ్ స్టైల్ ఉత్పత్తులు వీడియో వార్తలు వార్తల సబ్‌స్క్రిప్షన్ ఉక్రెయిన్‌తో యుద్ధం తరువాత రష్యాపై ఆంక్షల దశ నుంచి భారతదేశం రష్యా నుంచి అతి ఎక్కువ మోతాదులో ముడిచమురు నేరుగా దిగుమతి చేసుకొంటోంది. ప్రత్యేకించి ట్రంప్ ఆంక్షలకు గురైన ప్రధాన కంపెనీల నుంచి రిలయన్స్ పెట్రో సంస్థ అత్యధిక వాటాలో చమురు తెప్పించుకొంటోంది. ఇప్పుడు రష్యా క్రూడాయిల్ దిగుమతి ఆగిపోనుండటంతో రిలయన్స్ ఇతర భారతీయ కంపెనీలకు పిడుగు పాటు కానుంది. భారతీయ రిఫైనరీలు తమ దిగుమతులలో సగం వరకూ రష్యా నుంచే తెప్పించుకుంటున్నాయి. రిఫైనరీల ద్వారానే మార్కెట్‌కు అవసరం అయిన పెట్రోలు, డీజిల్ అందుతుంది. మరిన్ని కనుగొనండి సినిమా టిక్కెట్లు సంపాదకీయ వ్యాసాలు జిల్లా పర్యాటక గైడ్లు ఇ-పేపర్ యాక్సెస్ ఆన్‌లైన్ వార్తలు సూర్య వార్తాపత్రిక ఈ-పేపర్ యాక్సెస్ టెక్నాలజీ ట్రెండ్స్ ఆఫ్ బీట్ కంటెంట్ క్రీడా వస్తువులు ఇప్పుడు రష్యా ఆంక్షలతో క్రమేపీ భారతీయ చమురు కంపెనీలు, రిఫైనరీలు ఈ లోటును ఇతరత్రా మార్గాల ద్వారా భర్తీ చేసుకోవల్సి ఉంటుంది. మారిటైం ఇంటలిజెన్స్ విశ్లేషణ సంస్థ కెప్లెర్ ఇప్పటి పరిస్థితి గురించి స్పందించింది. డిసెంబర్‌లో రష్యా నుంచి భారీ స్థాయిలో క్రూడాయిల్ రాక తగ్గుతుంది. డిసెంబర్‌లో ఈ క్షీణత ప్రభావం మన మార్కెట్‌పై తీవ్రంగానే పడుతుంది. అయితే వచ్చే ఏడాది ఆరంభంలో క్రమేపీ ఈ ప్రభావం నుంచి బయటపడవచ్చు. కానీ క్రూడాయిల్ రప్పించుకునేందుకు సంబంధిత మధ్యవర్తులు లేదా దళారులు , ప్రత్యామ్నాయ మార్గాలను తక్షణ రీతిలో ఇప్పటి నుంచే వెతుక్కోవల్సి ఉంటుందని విశ్లేషణ సంస్థ తెలిపింది.




# రాహుల్ తాళి వ్యాఖ్యలపై దుమారం

అందాల రాక్షసి'తో హీరోగా, చి ల సౌ సినిమాతో దర్శకుడిగా మంచి పేరు సంపాదించుకున్న రాహుల్ రవీంద్రన్ ఇటీవల మంగళ సూత్రం విషయంలో చేసిన కామెంట్లు పెద్ద రచ్చ చేస్తున్నాయి. చూస్తూ ఉంటే సమస్య అంతకంతకు పెరిగేలానే ఉంది. ఇప్పటికే ఆయన భార్య, గాయని చిన్మయి తరుచూ పలు కామెంట్లతో నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఇష్యూలు అలా ఉండగానే ఇప్పుడు రాహుల్ మాట్లాడిన మాటలు పెద్ద దుమారమే రేపుతున్నాయి. గీతా ఆర్ట్స్ సమర్పణలో రష్మిక మందన్నా కథానాయికగా రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' మరో రెండు రోజుల్లో 7న) విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రాహుల్, ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పెళ్లి తర్వాత మహిళలు తప్పనిసరిగా మంగళసూత్రం ధరించాలనే ఆచారాన్ని నేను సమర్థించను. అది పూర్తిగా నా భార్య చిన్మయి ఇష్టం. నేను ఎప్పుడూ ఆమెపై బలవంతం చేయలేదు. ఒక మహిళ మెడలో తాళి ఉంటేనే ఆమె పెళ్లయిందని ఎందుకు గుర్తించాలి? మగవాడికి అలాంటి గుర్తు ఉండదు కదా? ఇది లింగ వివక్షలోకి వస్తుంది. సమాన హక్కులు రావాలంటే ఇలాంటి పాత ఆచారాలను ప్రశ్నించాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలు వైరల్ అవ్వడంతో సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన వస్తోంది. కొంతమంది నెటిజన్లు రాహుల్-చిన్మయి దంపతులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. నీ భార్య తాళి వేసుకోదు.. నువ్వు జంధ్యం వేసుకున్నావా?, హిందూ సంప్రదాయాలను ఎందుకు అవమానిస్తున్నావు? అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం రాహుల్ అభిప్రాయాన్ని సమర్థిస్తూ.. ప్రతి ఒక్కరికీ తమ ఆలోచన స్వేచ్ఛ ఉంది. సమాజం మారాలంటే ఇలాంటి అభిప్రాయాలు రావాలి అని చెబుతున్నారు. ఇక చిన్మయి కూడా తన భర్తకు మద్దతుగా స్పందించింది. ఒక నెటిజన్ మంగళసూత్రం స్త్రీకి భద్రత ఇస్తుందని రాయగా, చిన్మయి సమాధానంగా.. మంగళసూత్రం లైంగిక దాడులు లేదా వేధింపులను ఆపలేదు. పుట్టిన పిల్లలపైనా దారుణాలు జరుగుతున్నాయి కదా అప్పుడు తాళి ఎలా రక్షిస్తుంది?అని కౌంటర్ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలతో రాహుల్,చిన్మయి దంపతులపై సోషల్ మీడియాలో చర్చ కొనసాగుతోంది.




# పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు

రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఒక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్న గ్లిమ్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చిబాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహామాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యూవేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు.




## అనగనగా ఒక రాజులో పాట పాడిన నవీన్

మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాను జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మ్యాడ్ ఫేం కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సి ఉండగా.. మారి చేతుల్లోకి వెళ్లింది. ఈ సినిమా కోసం నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారిపోయాడన్న వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజా సమాచారం ప్రకారం నవీన్ పొలిశెట్టి పాడిన ఈ పాట నవంబర్ మూడో వారంలో లాంచ్ కానుంది. ఇప్పటిదాకా విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కామిక్ టచ్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు..




## గర్ల్‌ఫ్రెండ్ మూవీ సంతృప్తిని ఇచ్చే సినిమా

### నిర్మాత అల్లు అరవింద్ కామెంట్స్

రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో, రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో రూపొందిన 'ది గర్ల్‌ఫ్రెండ్' ఈనెల 7న విడుదల కానుంది. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ చిత్రం ట్రైలర్ నుంచి మంచి హైప్ క్రియేట్ చేయడంతో సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో తాజాగా బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. అల్లు అరవింద్ మాట్లాడుతూ.. పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. నేను చాలా సినిమాలు తీశాను, డబ్బులు సంపాదించాను. కానీ 'ది గర్ల్‌ఫ్రెండ్' మాత్రం తృప్తికోసం తీశాను అంటూ వ్యాఖ్యానించారు. 2021లో ఈ కథ విన్నప్పటి నుంచి సినిమా తీయాలని ఎదురుచూశాను. సమాజానికి బోల్డ్‌గా కొన్ని విషయాలు చెప్పాలనిపించింది. అందుకే ఈ సినిమా చేశాము. ఇది చాలా సున్నితమైన సబ్జెక్ట్. ప్రతి యువకుడు, యువతి తప్పకుండా చూడాల్సిన సినిమా ఇదని అన్నారు. ఇందులో ఎన్ని పాటలు ఉన్నాయి, ఎన్ని ÷టింగ్‌లు ఉన్నాయి, ఏం పంచ్‌లు ఉన్నాయనేది ఈ సినిమాకు వర్తించదని, 'మన ఇంట్లో ఆడవాళ్ల మనస్సుల్లో ఏమి కోరికలు, భావోద్వేగాలు ఉంటాయో ఈ సినిమా చూపిస్తుంది. కథ అతి సున్నితంగా మొదలై, అతి ఘాటుగా ముగుస్తుంది. చూసిన వారు ఈ సినిమాను మర్చిపోలేరు? ఈ కథ వెంటాడుతుంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' కి తక్కువ రేటింగ్ ఇవ్వలేరు అంత సంతృప్తికరంగా ఉంటుంది సినిమా అని స్పష్టం చేశారు.



## ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్' సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన 'మహాకాళి' కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు-..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం-టె-డ్ ప్రాజెక్ట్ 'మహాకాళి' లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.

## మోహన్ లాల్ తనయుడు ప్రణవ్

# లాల్ మూవీ డిఎస్ ఈరే

మలయాళ స్టార్ నటుడు మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ లాల్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం 'డీయస్ ఈరే'. ఈ సినిమాకు భ్రమ్మాయుగం దర్శకుడు రాహుల్ సదశివన్ దర్శకత్వం వహించగా మలయాళంలో ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మిస్టరీ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతుంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com